Regd. No. H. NL. 18.

10 పేజీలు 75 పైసలు

21-10-1983 శుక్రవారం

Grams: XEROX
జెరాక్స్
(ఫోటోస్టాట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
దస్తావేజులు, మార్కుల జాబితాలు, ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు ఏదైనా తయారుగానే కాపీలు తీసి ఇవ్వబడును.
Rtn. డి. వి. హరిబాబు
రాజా థియేటర్ దగ్గర - నెల్లూరు
ఫోన్: 3848

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 54 సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 42

SUGUNA
అత్యుత్తమమైన మోటార్లు
సుగుణా
మన్నికగల పంపుసెట్లు,
సుగుణా
M/s మూర్తి యింజనీరింగ్ కం.,
సుబేదారుపేటరోడ్డు, నెల్లూరు-1.
Phone: 5189 Res. 5152

'అమ్మ' ప్రసన్నత కోసం 'అన్న' ప్రయత్నం?

రాష్ట్రంలో కనీవిని ఎరుగని రీతిగా వృష్టించి అపారమైన నష్టాలకు కారణమైన తుపాను ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావును కూడా చిక్కుల్లో పడవేసి వెళ్ళిపోయింది. అధికారంలోకి వచ్చి పదినెలలు గడుస్తున్నప్పటికీ ఆలోచన

హైదరాబాదు లేఖ

లను, పథకాలను ప్రకటించడానికే తప్ప, ప్రజాసంక్షేమ కార్యక్రమాల అమలుపై దృష్టికేంద్రీకరించడానికి ముఖ్యమంత్రికి వ్యవధి దొరకలేదు. అయితే ఆయన అమలుచేసిన ఒకేఒక్క కార్యక్రమం రెండురూపాయలకు కిలోబియ్యం పథకం ప్రవేశపెట్టడం. కాని తుపాను తెచ్చిన నష్టాలకారణంగా ఈ పథకానికికూడా గండిపడే ప్రమాదం కనిపిస్తున్నది. అందువల్ల ముఖ్యమంత్రి తీవ్రంగా ఆందోళనచెందుతున్నారని తెలుస్తున్నది. తుపానులో సర్వం నష్టపోయినవారికి తక్షణ సహాయంగా కుటుంబానికి 10 లేక 15 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేయవలసి వస్తున్నందువల్ల, రెండురూపాయలకు కిలోబియ్యం పథకాన్ని అమలుచేయడానికి రాష్ట్రప్రభుత్వం పెట్టుకున్న బియ్యం నిల్వలు తరిగిపోతున్నాయని అధికార వర్గాలవారు తెలియజేస్తున్నారు. ఈ పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలో తెలియక అధికారయంత్రాంగం తికమకపడుతున్నది. తుపాను తనపైన విసిరిన సవాలును ఎదుర్కోడానికి ముఖ్యమంత్రి సర్వశక్తులు కూడదీసుకోడానికి ప్రయత్నిస్తున్నట్లుగా కనిపిస్తున్నది. అయితే జరిగిన నష్టం అపారమైనందువల్ల ఆయనకు నిధుల కొరత ఎదురవుతున్నది. అందుకోసం కేంద్రం ఉదారంగా సహాయం ఇచ్చేట్లు ప్రయత్నించాలి. ఆ సహాయం పొందడంలో లౌక్యంగా ప్రవర్తించకుండా సమస్యను వక్రదోవను పట్టిస్తున్నందువల్ల రాష్ట్ర ప్రయోజనాలకు భంగంకలుగుతుందని రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు.

ఏరకంగా చూసినప్పటికీ తుపాను సహాయ కార్యక్రమాలకు రాజకీయాల రంగు పులమడానికి ముందుగా ప్రయత్నించింది ముఖ్యమంత్రి అని చెప్పవచ్చు. శ్రీనగర్‌లో జరుగుతున్న ప్రతిపక్ష నాయకుల సమావేశం నుంచి హడావుడిగా వచ్చి హెలికాప్టర్‌పై వరద ప్రాంతాలను చుట్టివేసినతర్వాత ఎంతో నష్టంజరిగిందని, ప్రధానమంత్రి జన నష్టంపట్ల సానుభూతి అయినా తెలపలేదని ముఖ్యమంత్రి ప్రకటించారు. అంతటితో ఆగకుండా ప్రధాని రాష్ట్రానికి తాను

—కొరవ 8 వ పేజీలో

ఉపఎన్నికలలో కాంగ్రెస్ విద్రోహం?

పెద్దపల్లి, మార్టూరు ఉపఎన్నికలు పి.సి.సి. అధ్యక్షుడు డాక్టర్ రాజశేఖర రెడ్డికి విషమ పరీక్షగా పరిణమించబోతున్నాయి. ఈ రెండు ఉపఎన్నికల్లో కాంగ్రెస్ (ఐ) ఓడిపోతే అది రాజశేఖర రెడ్డి అసమర్థతకింద ప్రచారం చేయడానికి కాంగ్రెస్ (ఐ)లోని కొన్ని వర్గాలు ఇప్పటినుంచే సమాయత్తమవుతున్నాయి. గతంలో జి. వెంకటస్వామి అధ్యక్షుడుగా ఉన్నప్పుడు కొన్ని ఉపఎన్నికలలో పార్టీ ఓడిపోతే అది ఆయన అసమర్థతగా తేరిజు వేసినందువల్ల ఇప్పుడు అదే సూత్రాన్ని రాజశేఖరరెడ్డికి కూడా వర్తింపచేయడానికి ఈ వర్గాలు సంకల్పించినట్లు తెలుస్తున్నది. పెద్దపల్లి మార్టూరు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడానికి ఏమాత్రం అవకాశాలున్నప్పటికీ వాటిని దెబ్బతీసి కాంగ్రెస్‌ను నేలకరిపించడానికి పార్టీలోని కొందరు పెద్దలు పథకంవేశారని విశ్వసనీయ వర్గాలవారు తెలిపారు. ఈ విషయాన్ని ధృవపరుస్తూ "గతంలో మా పార్టీలో తరచుగా ముఖ్యమంత్రులను తొలగించాలని ఉద్యమాలు చేపట్టారు. ఇప్పుడు అధికారంలో లేనందువల్ల పార్టీ అధ్యక్షులను తొలగించాలనే ఉద్యమాన్ని చేపడతారు" అని కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలొకరు అన్నారు.

BlueFox

ప్రథమ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సింహపురీయలకు
సంతృప్తిని, మధురానుభూతిని
మిగుల్చుతున్న
మధుశాల

బ్లూ ఫాక్స్

(ఎయిర్ కండిషన్డ్)
బార్ అండ్ రెస్టారెంట్
మద్రాసు బస్టాండ్ - నెల్లూరు
ఫోన్: 5144

27-10-83 తేది
ప్రథమ వార్షికోత్సవం
జరుపుకొంటున్న
శుభ సందర్భంలో
అభిమానులందరికి

మా హృదయపూర్వక శుభాకాంక్షలు

దేశదేశాల పక్షుల కిలకిలా రవాలతో మనోజ్ఞంగా ప్రతిధ్వనించే

నేలపట్టు పైన చిన్న చూపు!

చిత్తశుద్ధిలేని లివహారంగా ఇటీవలం మన ప్రభుత్వ వహించిన ఆం ప్ర. ప్రభుత్వంవారు 'వన్యమృగరక్షణ' వారోత్సవాలో వహోత్సవాలో జరిపించి, ఊరూరా వరలు గిరలు పెట్టించి, జర్నీలు ఇర్లిలు తంగైపోయేట్లు లెక్చర్లు దంపించి మొక్కు

> జైబోలో
> వన్యమృగ రక్షణకు!

తీర్చుకున్నారు. ఇతర జిల్లాం వంగతి ఏమోగానీ, మన జిల్లాలోమాత్రం ఈ వారోత్సవాలు అన్నీ నమ్కారుమాత్ర వంబరాం మాదిర్నే విస్తృతంగా విన్మావ్యంగా జరిగిపోతుంటాయని మనం ఊహించుకోవడంలో తప్పేమీలేదు. మనవాళ్ళకున్న పెద్ద జబ్బేమిటయ్యా అంటే భావ దారిద్ర్యం. వన్యమృగరక్షణ అనగానే ఏ జీవ హాల్లోనో ఒకబోర్డు కట్టించి. మైక్ పెట్టించి, కాసేపు ఊదరగొట్టేస్తే రాయనుకొనే వన్మాదు మన ప్రభుత్వమ్నుంచి మనం యిప్పట్లో బయటపడలేము. ఈ వరలు ఈ లెక్చర్ల వల్ల ప్రయోజనమేమిటి; వన్యమృగరక్షణ కివి ఎట్లా తోర్పడ్తాయి అని ఆలోచించే శక్తి అనక్తి మనవారిలో మృగ్యమై పోతున్నాయి.

నిజానికి మనజిల్లాలో జరగాల్సిన వన్యమృగరక్షణ ఎంతవుంది: ఎంతశ్రద్ధగా చేస్తే ఈ వన్యమృగాలను రక్షించడం జరుగుతుంది.-అని ఆలోచించేవారు ఎవరున్నారు: అసలు వన్యమృగాలకు వేటంతింది మనజిల్లా ప్రాముఖ్యాన్ని అర్థం చేసుకునేవాళ్లెంతమందివున్నారు?


మనజిల్లాలో నేలపట్టు అనేవూరుంది. నెల్లూరునుంచి సూళ్ళూరుపేట వెళ్తుంటే దారిలో సూళ్ళూరుపేట సమీపాన "నేలపట్టు వన్యమృగరక్షణ కేంద్రం" అని కాలోయ ఒకబోర్డు కనబడుతుంది. అక్కడినుంచి తూర్పుదిశగా నాలుగైదు కి. మీ. కాలోయ వెళితే నేలపట్టు వస్తుంది. ఈ నేలపట్టు పులికాట్ సరస్సులో ఒక భాగం, మన రాష్ట్రంలోని మూడుసరస్సుల్లో (మిగతారెండు కొల్లేరు చింక) పులికాట్‌ను మించిందిలేదని మనం చెప్పుకునే మాటకాదు; భూగర్భ శాస్త్రజ్ఞులెందరో ప్రకటించారు. పులికాట్ సరస్సును ఒక'రత్నాలదీవి'గా వర్ణిస్తారు నిజానికి మన వాళ్ళలో శ్రద్ధ ఆసక్తి వుంటే, పులికాట్‌సరస్సు ఒక్కటి చాలు ఈ జిల్లా ఎన్నో రకాలుగా అభివృద్ధి చెందడానికి; పారిశ్రామికంగా చూస్తే అరొక జనేనంటారు అక్కడదొరికే తెల్లఇసుకం వగైరా ముడి సరుకుతో సిమెంటు తయారుచేయవచ్చునట; ఎరువుల తయారీలో ఉపయోగించవచ్చునట; ఇంకా ఎన్నో విధాలుగా పరిశ్రమలకు ఉపకరిస్తుందట. ఒక వర్జిన్ సాయిల్ (Virgin soil) అనవచ్చు

—కొరవ 10-పేజీలో

National నిప్పో స్పెషల్



నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్ సీల్'తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్ సీల్ వున్న మొట్టమొదటి పేపర్‌క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధిచెందిన నేషనల్ కంపెనీ (జపాన్) సాంకేతిక విధానంతో ఇది తయారుచేయబడింది. అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది. టార్చ్‌లైట్లకి మరియు ట్రాన్సిస్టర్లకి అనువైన బ్యాటరీ నిప్పో స్పెషల్.



National నిప్పో స్పెషల్

ప్రపంచ ప్రసిద్ధిచెందిన జపాన్‌లోని నేషనల్ కంపెనీ సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.

HL-2470

మాటకచేరి

కనుమరుగవుతున్న జానపద కళ-కత్తిసాము

★

అన్ని సమస్యలకు మహేష్‌యోగిగారి అద్భుత చిట్కా!

తోలుబొమ్మలాటలు, గంగిరెద్దు ఆటలు, కోలాటం, బుర్రకథలు, హరికథలు, జముకుల కథ వగైరా జానపదకళారూపాలు ఇప్పటికీ కొనప్రాణంతోనైనా ఈ నేలమీద మిగలగల్గివున్నాయంటే అందుకు కారణం అవి కొందరికైనా బ్రతుకుతెరువు కావడమే. ఈ నాటికీ కొన్ని కుటుంబాలు ఈ జానపదకళలనే ఆధారం చేసుకుని బ్రతుకుతున్నాయి: వారివల్లనే అవి మనగలుగుతున్నాయి.



కత్తిసాము విద్వాంసుడు కటిశెట్టి వెంకటరామయ్య

అంటే, ఏదో ఒక రూపంలో ఎంతో కొంత ప్రచారంలో ఉన్నా జానపద కళలు పరిశీలనాపాటు ప్రకటించబడి ఉన్నాయి: కేవలం రాజాశ్రయంలో, రాజుల వినోద విలాసాలకు, ఖుషీకలాపాలకు మాత్రమే పరిమితమైవుండిన కళలు, అవి ఎంత గొప్పవైనా, కాలగర్భంలో కలిసిపోకతప్పటంలేదు.

అట్లా కాలంతో అంతరించి అంతర్ధాన మవుతున్న జానపదకళల్లో కత్తిసాము ఒకటి. ఇటీవల నెల్లూరులో జరిగిన జాతీయ 'గ్రామీణ' క్రీడోత్సవాల సందర్భంగా ప్రతిరోజూ 'కళాక్షేత్ర' ఆడిటోరియంలో కొన్ని 'సాంస్కృతిక' కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. జనాభావం వల్ల ప్రదర్శకులు నిరుత్సాహపడ్డారుగానీ, ప్రదర్శనలు మాత్రం బాగానే సాగాయి. అందులో ఒక రోజున వెంకటగిరికి చెందిన కటిశెట్టి వెంకట్రామయ్య అనే 62ఏళ్ళ ఇక్కవంశం మూత లాయన అద్భుతంగా కత్తిసాము, కర్రసాము చేసి చూపారు.

వెంకటగిరిలో జమీందార్ల పోషణలో ఉండేవట ఈ కత్తి కర్రసాములు వర్ధిల్లాయట వెంకట్రామయ్య తాతముత్తాతల కాలంనుంచి వారు ఈ జానపదకళను అభ్యసిస్తూ, రాజాశ్రయంలో జీవనం సాగిస్తూ వచ్చారట. వెంకట్రామయ్య తండ్రి పెద పెంచలయ్య తాత

—కొరవ 10 వ పేజీలో

రాజ్యాంగ విషయమా- రాజకీయ వివాదమా?

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల మధ్య సంబంధం ఇటీవల ఒక పెద్ద వివాదంగా పరిణమించింది. రాష్ట్రాలకు ఉన్నటువంటి హెచ్చు అధికారాలు లేవు; అవి తరచు కేంద్రప్రభుత్వం మీద ఆధారపడే పరిస్థితి తొలగి, స్వతంత్రంగా వ్యవహరించగల్గేట్లు చూపించాలని; కేంద్రం కేవలం రక్షణ, విదేశీ వ్యవహారాలు వగైరా విషయాలకు మాత్రమే పరిమితం కావాలని ప్రతిపక్షాలు అంటున్నాయి. ఈ వాదనను అధికార పక్షమైన కాంగ్రెస్ ఐ, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తీవ్రంగా విమర్శిస్తూ, అలాగైతే కేంద్రం బలహీనపడిపోతే దేశమే అఖండతను కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నాయి.

నిజానికిది చాలా సున్నితమైన సమస్య. రాష్ట్రాలకు తగినన్ని అధికారాలుండటం ఎంత అవసరమో, కేంద్రం బలహీనపడకుండా ఉండటం అంతే అవసరం. రాష్ట్ర ప్రభుత్వాలు ఊరికి ఊరికే కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడే పరిస్థితి వుండకూడదు. అల్లాగే కేంద్రం రాష్ట్రప్రభుత్వంపై ఎటువంటి అధికారాలేని నామమాత్రపు ప్రభుత్వంగానూ ఉండటం మంచిది కాదు. ఇన్నిసంవత్సరాలూ ఈ వరదవ గాహన, పరస్పర సహకారంతోనే కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల సంబంధాలు కొనసాగుతూ వచ్చాయి. ఐతే ఇప్పుడు రాష్ట్రాలలో ప్రాంతీయపార్టీలు అధికారానికి రావడంతో పరిస్థితి మారిపోయింది. కేంద్రంలో రాష్ట్రాలలో ఒకేపార్టీ అధికారంలో వున్నన్నాళ్ళు ఈ వివాదం రాలేదు. వేర్వేరు పార్టీలున్నా, అవిరెండూ జాతీయపార్టీలై వున్నప్పుడూ ఇదేమంత వివాదం కాలేదు. కానీ ప్రాంతీయపార్టీలు అధికారానికి రావడంతో ఈ కేంద్ర, రాష్ట్ర సంబంధాలను తిరగతోడాల్సివచ్చింది.

అందుకోసమే కేంద్ర ప్రభుత్వం సర్కారియా కమీషన్‌ను నియమించింది. ఐతే ఆ కమీషను యింకా విచారణైనా మొదలు పెట్టక ముందే, ప్రతిపక్షాలు ఈ సమస్యపై చర్చించే ప్రత్యేకంగా చేయకపోతే కాక, శ్రీనగర్‌లో సమావేశంకూడా జరిపి

[column heading graphic]

తీర్మానాలు చేశాయి. ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావుగారైతే ఏకంగా కేంద్రానికి ఒకే మంత్రం అన్నట్లు, ప్రతిదానికీ కేంద్రప్రభుత్వంమీద విరుచుకపడుతూ రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలివ్వకపోవడమే అన్ని అనర్థాలకు మూలకారణమైనట్లు మాట్లాడుతున్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని సహాయం కోరడం 'యాచించడం'గా ఆయన వర్ణిస్తున్నాడంటే, ఆయన ఎంత తీవ్రమైన ధోరణిలో ఉన్నారో అర్థమవుతుంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలను పునఃపరిశీలన అవసరమే. కానీ దానికి ప్రశాంత వాతావరణంలో జరగాల్సింది. ఈ వివాదానికి మూలకారణం రాజకీయాలే కావచ్చు: కానీ దీన్నొక రాజకీయ వివాదంగా కాక, రాజ్యాంగపరమైన సమస్యగానే పరిశీలించాలి. దేశంలో మారిన పరిస్థితులను దృష్టిలో వుంచుకొని, అవసరమైతే రాజ్యాంగంలో మార్పులుచేసుకోవడం ఎవరికీ అభ్యంతరం ఉండదు. ఐతే అది తాత్కాలిక ప్రయోజనాలకోసో, రాజకీయకారణాలకోసో జరగడం మాత్రం ఎవరికీ మంచిదికాదు.

అసలు ఈ విషయంలో ప్రతిపక్షాలన్నీ ఏకాభిప్రాయం కలిగివున్నాయా అన్నదికూడా అనుమానమే. రాష్ట్రాలకు హెచ్చుఅధికారాలుండాలని ప్రతిపక్షాలంటున్నా, అది ఎంతవరకు అనే విషయంలో ఏకాభిప్రాయం లేదనే చెప్పవచ్చు. రాష్ట్రాలు బలంగావుండడం తమ అభిమతమని, ఐతే అంత మాత్రాన కేంద్రంబలహీనపడాలన్నది తమ అభిప్రాయం కాదని జనతా, లోక్‌దళ్ తదితర జాతీయ పార్టీలంటున్నాయి. తెలుగుదేశం వంటి ప్రాంతీయపార్టీలు మాత్రం కేంద్రం ఏమైనా-సరే, రాష్ట్రాలకు సర్వాధికారాలు సంక్రమించాలని అంటున్నాయి. ఈ రెండుఅభిప్రాయాలలోని అంతర్గత వైరుధ్యాన్ని ఇవ్వాళ ఈ పార్టీలు రాజకీయ కారణాలతో కప్పిపుచ్చుకున్నా, ఏనాటికైనా ఇది వారి మధ్య పొత్తు కుదిరే విషయంగా కనబడదు.

ఏమైనా సర్కారియా కమీషన్ నియామకం జరిగిన తర్వాతకూడా ప్రతిపక్షాలిట్లా వివాదంచేయడం బాగలేదు. తమకీ విషయంలో ఏకాభిప్రాయమే వుంటే, దాన్ని సర్కారియా కమీషన్‌కే వెల్లడించి తమ వాదన వినిపింపజేసుకోవచ్చు. కమీషను అంతవరకైనా ప్రతిపక్షాలు నిగ్రహంతో వ్యవహరించలేకపోతున్నాయంటే, ఈ వివాదాన్ని కేవలం రాజకీయంగా ఉపయోగించుకోవడమే వారి లక్ష్యంగా భావించాల్సవస్తుంది. ఇది వివాదాలతో ఆరోపణలతో పరిష్కారమయ్యే సమస్యకాదు. రాజ్యాంగ విషయం కావల్సింది రాజకీయవివాదం కావడం దురదృష్టకరం. దీని వల్ల ప్రజలలో గందరగోళం. అనవసరమైన అపోహలుతప్ప. జరిగేమేలేమీ లేదు.

గ్రామీణ వైద్యులకు అన్యాయం!

గ్రామీణవైద్యశాలలో పని చేసే వైద్యులు, మెటర్నిటీ అసిస్టెంట్లు ఉద్యోగ విరమణ వయోపరిమితిని 60 సంవత్సరాలుగా రాష్ట్రప్రభుత్వం 1966లో నిర్ణయించింది. వారికి రిటైర్‌మెంటు వున్నా, రిటైర్‌మెంట్ సౌకర్యాలు మాత్రంలేవు. ప్రపంచంలో ఎక్కడాలేని విచిత్రమైన పద్ధతి దేశీయవైద్యసిబ్బందికి ఎదురౌతుంది. అటులా ప్రభుత్వోద్యోగులకు పెన్షన్. గ్రాట్యుటీ వగైరాలు చెల్లిస్తున్న ప్రభుత్వం గ్రామీణవైద్యం విషయంలో మాత్రం ఈ వైఖరివహిస్తుండటం న్యాయం కాదు. రిటైరైన గ్రామీణ వైద్యులు, మెటర్నిటీ అసిస్టెంట్లు సుమారు 500 మంది ఉంటారు. వారికి రిటైర్‌మెంట్ సౌకర్యాలు కల్పించకుండా, దరిద్రనారాయణ చేయడం ప్రభుత్వానికి తగదు. ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఆలకించేవారే కనబడటంలేదు. పైగా యిప్పుడు ఉద్యోగవిరమణ వయస్సు 58 సంవత్సరాలకు తగ్గించారు. ఐనా రిటైర్మెంట్ సౌకర్యాలు మాత్రం యివ్వటంలేదు. 'తెలుగుదేశం' ప్రభుత్వం గ్రామీణ వైద్యసిబ్బంది ఇబ్బందులను

జనవాణి

సానుభూతితో గమనించి, వారికి రిటైర్మెంట్ సౌకర్యాలు కలగచేయాలని కోరుతున్నాము.

నెల్లూరు -డాక్టర్ జె. శ్రీరాములు
ప్రధాన కార్యదర్శి
ఆం. ప్ర. రిటైర్డ్ గ్రామీణ వైద్య. మెటర్నిటీ అసిస్టెంట్ల సంఘం.

ఇండేన్ గ్యాస్ ఇబ్బందులు

నెల్లూరులో కార్‌గ్యాస్, ఇండేన్ గ్యాస్, హెచ్. పి. గ్యాస్ ఉన్నాయి. కార్‌గ్యాస్ సరఫరా ఇటీవలం కాస్తమెరుగయినట్లుంది. హెచ్. పి. గ్యాస్ కొత్త కనెక్షన్లంకే యిస్తున్నారు. పోతే ఇటీవలం దాకా ఎంతోబాగుండే ఇండేన్ గ్యాస్ ఆరునెలలనుంచి ఎందువల్లనో సరిగా సరఫరాకావడంలేదు.

గ్యాస్ అయిపోగానే బుక్‌చేస్తే సుమారు 60 రోజులకుగానీ రాదని చెప్తున్నారు. అంతమాత్రానికి ఈ కనెక్షన్లు యివ్వడమెందుకు? ఈ సంవత్సరాంతానికి ఐదువేల కనెక్షన్లిస్తామని మంత్రిగారు చెప్తున్నారు. కానీ యిప్పుడు ఇచ్చిన వాటికే సరిగ్గా గ్యాస్ సరఫరా చేయలేకున్నారు.

బజారులో కిరసనాయిలు లీటరు రూ 3 లు. రూ. 3-25 దాకావుంది. బొగ్గులబస్తా రూ. 60 లు, గ్యాస్ మాద్దామా ఎప్పుడొస్తుందో తెలియదు. పొయ్యిరాజేసుకోడానికికూడా గతిలేని ప్రగతి మనం సాధించింది.

నెల్లూరు – ప్రయాగ లలిత

స్వంతభవనం పాడుబెట్టి...!

దర్గామిట్టలో కొండాయపాలెం గేటు వద్ద సాంఘిక సంక్షేమశాఖవారు చాలా కాలం క్రిందట కట్టించిన భవనంలో ఒకటి యిప్పటికీ ఖాళీగావుంది. అది వెనుకబడిన తరగతుల విద్యార్థులహాస్టల్

—రెండవ 6 వ పేజీలో

నగుబాటు నిషేధం!

'యోజన' ప్రత్యేకసంచికపై నిషేధం గురించి 'మా టకచేరి'లో (అక్టోబరు 14) ముచ్చటించడం మెచ్చదగిన విషయం. నాకు తెలిసి ఒక 'ఈనాడు'లో తప్ప (అదైనా ఒక వార్తగా మాత్రమే) ఇక ఏ తెలుగుపత్రికా ఈచర్యను ఇంత వివరంగా హాటుగా విమర్శించిన పాపాన పోలేదు.

అయితే ప్రయివేటు పత్రికలను, రచనలను నిషేధించడంలో మనసర్కారు వారు ఎంతగా అభ్యాసపడివున్నారో ఈ 'యోజన' నిషేధంలోకూడా తమ అప్రయోజకత్వం అంతగా నిరూపించుకున్నారు. సగం పత్రికలను దేశం మీదికి వదిలిన తర్వాతగానీ వాటిపై ప్రభుత్వం తన నిషేధాస్త్రాన్ని ప్రయోగించలేకపోయింది: ఈ విశేషసంచికను సర్కారీగ్రంథాలయంలోనే చూసేభాగ్యం కలిగిందంటే, ఇక నిషేధం ఉందేమి, లేకేమి?

ఇట్లాంటి మిడుగురుపురుగుల మిడిసిపాటుకే కాబోలు 'అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతినాపలేరు' అన్నారు.

తిరుపతి —టి.ఎస్.ఆర్.

మేము - మీరు

స్థాలీపులాకంగానే!

'ఆధునిక కావ్యాలలో స్త్రీ' ని గూర్చి నేను వ్రాసిన వ్యాసం అసమగ్రంగా ఉందంటూ 'సేపే' గారు (అక్టోబరు 16) విమర్శించారు. ఆ వ్యాసం ఆధునిక కావ్యాలలో గోచరించే కొన్ని స్త్రీ పాత్రలను గురించి వ్రాసినదేకాని, ఆధునిక కావ్యాలలో ఆ నాలుగు స్త్రీ పాత్రలు మాత్రమే ఉన్నవనికాని, వారిని మించిన వారు లేరనికాని నా అభిప్రాయంకాదు.

—రెండవ 6 వ పేజీలో

వరిపంట పండించే రైతులకు శుభవార్త

"ఎరిప్" వారి సరికొత్త ఉత్పాదన

చెలామిన్ (చిలేటెడ్ జింక్)

భూమిలో వాడుటకు అనువుగా తయారుచేయబడినది, భూమిలోని జింకు లోపమును అద్భుతముగా త్వరితగతిని నివారించి, అధికపంట దిగుబడులకు తోడ్పడుతుంది, దుక్కిలోను మరియు పైరు నాటిన తరువాతకూడా 35 రోజులలోకూడా వాడవచ్చును, అన్ని ఎరువులు మరియు పురుగు మందుల షాపులలో దొరుకును.

భవన నిర్మాతలకు శుభవార్త

మీ సుందర భవనాలకు మరింత శోభనుచేకూర్చే నాజూకు, నాణ్యతకలిగి మీ అభిరుచులకు అనుగుణంగా అందాలు ప్రతిబింబింపచేసేలా

ఉడ్‌వర్క్స్ డెకరేషన్స్ - అల్యూమినం లైనింగ్ వర్క్సు

మీ అర్డర్లనిచ్చి చేయగలము.

హోటల్ మురళీకృష్ణ
మద్రాసు బస్టాండు. నెల్లూరు, ఫోను 5722

-పి. మునికృష్ణమాచార్య
ఉడ్‌వర్క్స్ డెకరేటర్.

శ్రీ గ్రోసు గోపాలయ్య (ప్రొప్రయిటర్, హోటల్ మురళీకృష్ణ) గారి ఆశీస్సులతో

ఫోన్ : 3470 (Res.)

మీరెన్నో రోజులనుండి ఎదురుచూస్తున్న దేశ విదేశాల్లో ఖ్యాతిగాంచిన

'కెమ్ ప్లాస్ట్'

పి. వి. సి. పైపులు మావద్ద వచ్చియున్నవి.

- మద్రాసు ధరలకే మావద్ద లభించును.
- రెండుమూడు రోజుల్లోనే 'డెలివరి' ఇవ్వగలము.
- మీరిచ్చే సొమ్ముకు సరితూగే పి. వి. సి పైపులు.

ఇతర అన్ని వివరములకు మమ్ము సంప్రదించండి.

జె. హర్షారెడ్డి
మేనేజింగ్ పార్ట్‌నర్

శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్

C/o. జె. వి ఫైనాన్స్ కో.
పోలీస్ ఆఫీస్ రోడ్డు – దర్గామిట్ట – నెల్లూరు.

పనిచేయు వేళలు: ఉదయం 9-00 నుండి 12-00 వరకు
సాయంత్రం 3-00 నుండి 6-00 వరకు

బుల్లి పెట్టెలో బూచికాదు భూతం! గాంధీజీ ఎదుటనా రక్తపాతం?

"బూచాడమ్మా బూచాడు బుల్లిపెట్టెలో ఉన్నాడు"

—అంటూ ఒకానొక సినిమాకవి తెగ మురిసిపోతూ వర్ణించాడు టెలిఫోన్ యంత్రాన్ని! ఆ బూచాడు 'కమలకెప్పుడు కన బడ'కపోయినా, 'కథలనెన్నో' చెబుతా

ఇదీ సింహపురి

డా॥ ఉలికవివలకు బొమ్మ టెలిఫోన్ యంత్రాన్ని చూస్తే ఉవిపీకవిగారికి ఇంత ముద్దొచ్చిందో తెలియదుగానీ, అందులో 'బూచాడు' వున్నాడని ఆయన చేసినటువంటి మాత్రం అద్భుతంగానే ఉంది.

నిజంగానే ఈ టెలిఫోన్ పెట్టెల్లో ఏదో బూచిచేరిందా అనిపిస్తూంది! లేక పోతే ఒక నెంబరు తిప్పితే మరొక నెంబరు రావడమేమిటి? ఒక నెంబరుతో మాట్లాడుతుంటే మరొక నెంబరు లోర బడటమేమిటి? ఏ అల్లాగిల్లా లేకుండా ఉన్నట్టుండి కనెక్షన్ తెగిపోవడమేమిటి? వీటన్నిటిమించి, టెలిఫోన్ బిల్లుల పత కల్లో నల్లింపాటిరి మనరక్తం పీల్చడమేమిటి?

టెలిఫోన్‌లో ఏ బూచో, ఏదెయ్యమో వుంటడమే ఈ 'గాలిచేష్టల'న్నిటికి కారణమేమో! మాన్యువల్ నుండి ఆటోమేటిక్ ఎక్స్ఛేంజికి మారడంతో, ఏ హసకీయుల టెలిఫోన్ బాధలన్నీ తీరిపోగలవని అనుకున్నాము. ఐతే మేము అప్పుడే అన్నాము. అయ్యా! ఇప్పుడవతలొక మనిషైనా ఉన్నాడు ఏదో జవాబుచెప్ప డానికి. ఆటోమాటిక్ ఎక్స్ఛేంజ అయితే మనకు నెంబరురాకున్నా, రాంగ్ నెంబరు వచ్చినా ఎవరితో చెప్పుకోవాలి! టెలిఫోన్ వాడకందార్లకి అరణ్యరోదనమే అవు తుందేమోనన్నాము. ఇప్పుడించుమించు అంతేఅయింది!

రాంగ్ నెంబర్లు రావడం మధ్యలో డిస్‌కనెక్టు కావడం ఆటోమేటిక్ ఎక్స్ఛేంజి బాలారిష్టాలివి: కొన్నాళ్ళకు అవి సర్దుబాటయి బండి దారిలో పడగలదని టెలికమ్యూనికేషన్స్ శాఖ అధికారులు అప్పుడు హామీ యిచ్చారు. కానీ ఆనాటి బాలారిష్టం ఈనాటికి రోగారిష్టంగానే తగలబడిందంటే, ఇది ఇక నయమయ్యే జబ్బు కాదనే అనుకోవల్సి వస్తూంది. ప్రతి నాలుగుకాల్స్‌కూ ఒకటి చొప్పున రాంగ్ నెంబరు వస్తుంది. మాన్యువల్ ఎక్స్ఛేంజిలో రాంగ్‌నెంబరు యిస్తే అవతే

—కొరవ 8 వ పేజీలో

WANTED

A LADY B Sc., CANDIDATE FOR OUR PHARMACEUTICALS FACTORY, NELLORE, WHO PASSED IN 1980 WITH CHEMISTRY MAIN

Contact :
BOX NO. 269
ZAMIN RYOT, NELLORE.

వేలం ప్రకటన

కర్నూలు ప్రిన్సిపల్ సబ్ కోర్టులో

O. S. 47/74 E. P. 54/82

మొగిళ్ళపల్లె నారాయణరెడ్డి -D H

1. ఆళ్ళగడ్డ శేషిరెడ్డి వగైరాలు -J. Ds.

యీ నెంబరులోని డిక్రీహోల్డరు ప్రతివాదుల తాలూకు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని డిక్రీబాకీకిగాను యీలంకోరగా కోర్టువారు 10-11-83 తేదీన వేలం విర్ణయించినారు కావలసినవారు సవాలు చేయవలయునని తెలుపడమైనది.

షెడ్యూలు

కర్నూలు డి॥ ఆత్మకూరు తాలూకా ఆత్మకూరు సబ్ డి॥లో చేరిన యీశాం గ్రామంలోని ప్రతివాదుల తాలూకు స్థిరాస్తి వివరం :

1. స ర్వే, నెం. 685 యు 11-28 సెం. శిస్తు 22-00 మద్రియాను
2. స ర్వే, నెం. 332 యు 4-76 శిస్తు 8-00 తుంగచేను
3. స ర్వే, నెం. 474 యు 4-84 శిస్తు 10-00 మాలవిచేను
4. స ర్వే, నెం. 298 యు 0-58 శిస్తు 1-16 ముప్పలామెచేను
5. స ర్వే, నెం. 342 యు 1-58 శిస్తు 2-12 ముప్పలామెచేను
6. స ర్వే, నెం. 618 యు 8-00 శిస్తు 12-15 బొక్కచెక్కబండి

తూ॥ సోమిరెడ్డి నాగమ్మ ప॥ గుండంపల్లె చిన్నబాలిరెడ్డి ఉ॥ రస్తా దరంపోగు ద॥ పోలూరి రామిరెడ్డి భూమి.

షరా :- 1వ అయిటం 11-28 పైకి 9-75 పశ్చిమ దిశ సంపుమ నంది కొట్కూరు Land Mortgage బ్యాంకికి 4000లకు సంవత్సరం 13 100కి 0-75 వడ్డీతో ఆయకం వుంటున్నది.

కె. సుదర్శన్‌గుప్త
అడ్వకేటు కర్నూలు

సమితి ఉపఎన్నికలెప్పుడు?

జిల్లాలో రెండు సమితి అధ్యక్షస్థానాలకు ఉపఎన్నికలు జరగాల్సివుంది. అవి- కోట, వెంకటాచలం. కోటసమితికి మే నెలలో, వెంకటాచలం సమితికి జూలైలో ఎన్నికలు జరిగుండాలి. ఐనా యింతదాకా ఏ ఎన్నికా జరగకపోవడమటుంచి, అసలు జరపాలనే ఉద్దేశం కూడా కనబడటంలేదంటే, దీనిభావమేమి తిరుమలేశా?

నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు వెంకటగిరి నియోజకవర్గంనుండి శాసన సభకు ఎన్నికైనతర్వాత, ఫిబ్రవరి 9 తేదీన కోటసమితి అధ్యక్షపదవికిరాజీనామా చేశారు; అప్పట్నుంచి. పెత్తనం నల్లపరెడ్డివారిదే అయినా- పేరుకు ఉపాధ్యక్షుడు ఎద్దల వేణుగోపాలరెడ్డి అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్నారు.

వెంకటాచలంలో- డాక్టర్ బాల చెన్నయ్య జిల్లా చేర్మన్‌గా ఎన్నికయి, సమితిఅధ్యక్ష పదవికి ఏప్రెల్ 10 తేదీ రాజీనామా యిచ్చిన నాటినుంచి ఉపాధ్యక్షుడు ఇ. రామకృష్ణారెడ్డి ఇన్‌చార్జి అధ్యక్షుడుగా ఉంటున్నారు.

పంచాయితీ చట్టం ప్రకారం, సమితి

కోట వెంకటాచలం ప్రశ్నలు

అధ్యక్ష స్థానం ఖాళీ అయితే ఉపఎన్నిక 120 రోజులలో జరగాలి అంటే, కోట సమితికి మే తేదీ లోగా వెంకటాచలం సమితికి జూలై 10 తేదీలోగా ఉపఎన్నికలు జరిపించివుండాలి, కాని ఇంతదాకా ఆ అలికిడి లేకపోవడమేకాక, అసలు ఉపఎన్నికలు జరగాల్సిన అన్నిసమితులకు గడువును నవంబరు నెలాఖరు దాకా పొడిగిస్తూ ఉత్తర్వులు పోశారట!

అధికారం తమచేతిలోవున్నా, ఉపఎన్నికలంటే 'తెలుగుదేశం' వారు ఎంత కింత వెనుకంజ వేస్తున్నారు; ఎందుకు మల్లగుల్లాలుపడుతున్నారు! జిల్లాలోరెండు సమితులూ వారి అధీనంలోవున్నవే! అయినా తెలుగు దేశీయులు ఉపఎన్నికల విషయంలో మీనమేషాలు లెక్క పెడుతున్నారంటే, అందుకు కారణాలు లేకపోలేదు. కోట సమితికి సంబంధించి, అధికారాన్ని మరొకరికి ఇచ్చేకి- వారెంత తమకు ముఖ్యులు అనుచరులు అయినా సరే. పట్టివ్వడం నల్లపరెడ్డి సోదరులకు యిష్టం లేదట. ఈ విషయంలో మంత్రి శ్రీనివాసులురెడ్డి అయినా కాస్త పట్టు విడు

—కొరవ 8 వ పేజీలో

నేలటూరు పట్టాల ప్రహసనం!

నెల్లూరుతాలూకా నేలటూరులో 1982 జూన్ 30తేదీన ముప్పయి 5 కుటుంబాలకు మనకవహించిన సర్కారువారు పట్టా కాగితాలు దయచేయించారు. తలా 50 సెంట్లు మెట్ట, 25సెంట్లమాగాణి. అందరూ బలహీన వర్గాలకు చెందిన పేదవారే! పట్టాల పంపకంతో ఆ పేదవారు సంబరపడిపోయారు

కాని ఆనాటి నుంచి ఈనాటి వరకు వారికా పట్టాకాగితాలే తప్ప, పొలం చూపించిన పుణ్యాత్ముడులేడు. ఆ పొలం వరకవిపూడికి చెందిన శ్రీమతి కావులూరు వెంకట సుబ్బమ్మ మిగులుభూమిఅట దాన్ని మిగులు భూమిగా ప్రకటించడమూ జరిగింది; పేదలకు పట్టాలలో పంచివేయడమూ జరిగింది అంతా కాగితాలమీదనే! అనుభవంలో మాత్రం భూమియింకా ఆమె స్వాధీనంలోనే ఉందట.

పట్టాకాగితాలు పంచిపెట్టేస్తూనే తమ పని అయిపోయినట్లు అధికారులు కానీ భావిస్తారు. పల్లెల్లో పేదవారికి భూమి స్వాధీనం చేసే దెవరు; ఏపొలం ఎవరికి కేటాయించారో చెప్పేదెవరు! ఒకటిన్నర సంవత్సరంగా పట్టాకాగితాలు మాత్రం చేతపట్టుకొని, పొలం స్వాధీనంచేసే నాధుడులేక ఆ పేదలు అల్లాడుతున్నారంటే ఎంత అన్యాయమో చూడండి! భూమిస్వాధీనం చేసుకొని, పట్టాదార్లకు పంచిపెట్టలేనప్పుడు, ఇక కాగితాలు మాత్రం ఎందుకు? నాలికగీసుకోడానికా, చలిమంటవేసుకోడానికా!

మునిరత్నం కాలనీకి ముక్తి లేదా?

నాయుడుపేటకు దక్షిణంగా మూడు కి. మీ లలో గ్రాండ్ ట్రంకురోడ్డునానుకొని. 'మునిరత్నం కాలనీ' అనే ఒక దళితుని ఎనామిక్‌బోర్డు కనబడుతుంది. అప్పటి కలెక్టరు శ్రీ మునిరత్నంపేర కాలనీలు ఆయన స్వహస్తంలో ఈ కాలనీ వెలిసింది- మూడేళ్ళకిందట.


మంచిదే: కానీ కాలనీకట్టగానే, పేరు పెట్టగానే సరిపోయిందా? నాయుడుపేట టౌనులో రోడ్డుకటుయిటూ గుడిసెలువేసుకొని కాలక్షేపం చేస్తున్న దాదాపు 300 పేదకుటుంబాలను అక్కడినుంచి లేవదీసి, ఈ కాలనీలో స్థలాలిచ్చి, ఇళ్ళు

జిల్లావార్తలు

కట్టుకోడానికి కొంతసామానుకూడా అందచేశారు. రు 70 వేలు ఖర్చుచేసి బాదుగా బావులైట్లు, రోడ్లు, కమ్యూనిటీహాలు వగైరా సౌకర్యాలుగూడా ఏర్పాటుచేశారు.

అన్నీఉన్నాయి, అయిదవతనం లోపించిందన్నట్లు, ఎన్నిఉన్నా, ఆ పేదసాదలకు జీవనం లోపించడంతో కాలనీ క్రమంగా ఖాళీఅయిపోతూంది. పొద్దున లేస్తే పొట్టచేతపట్టుకొని నాయుడుపేటకు రావాలి, అంతకుముందు నాయుడుపేటలో వుంటుంటే, ఏ బంకులు పెట్టుకునో, చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునో బ్రతుకు సాగించుకుంటుండేవారు. అవన్నీ దురాక్రమణలంటూ తొలగించడంతో అందరూ కూలినాలిచేసుకొనక తప్పడం

—కొరవ 8 వ పేజీలో



చార్మినార్ రూఫింగ్ రేకులు

- మన్నికైనవి
- వాతావరణంవలన చెక్కుచెదరనివి
- అగ్నిని నిరోధించగలవి
- చౌకైనవి

హైదరాబాద్ ఆస్‌బెస్టాస్

ASP/HACP/825/TEL

అథరైజ్డ్ స్టాకిస్ట్: M/s. టంగుటూరి గురవయ్య అండ్ కో.,
8-5 1H పెద్ద.వీధిరోడ్డు - కావలి - 524 201
ఫోను: 178.

నెల్లూరు నఖచిత్రాలు

విమర్శకుడు

ఆరోపణలు : సవాళ్ళు

ఆవిశ్వాస తీర్మానం ప్రత్యారోపణం పర్వం మళ్ళీ మొదలయింది. మంత్రి పదవి శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి కాంట్రాక్టులు ఇచ్చి అవినీతిని అన్యాయాలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్(ఐ) పార్టీ ప్రెసిడెంటు శ్రీ వనం పెంచలయ్య, షేక్ గఫ్ మొహిద్దీన్, శాసనమండలి సభ్యులు శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి తదితరులు లోక ప్రకటనలో దుమ్మెత్తిపోశారు. కాంట్రాక్టులు వచ్చినవారికే. లోగడ కోట జూనియర్ కాలేజీకు దీర్ఘకాలిక బండా విరాళాలు వసూలు చేశారు; కానీ ఒకరాత మూసిన్న లెక్కల స్థలం తపితంగా ఇచ్చి, దాన్ని కౌలుదారులు ప్రభుత్వానికి స్వాధీనం చేయకుండా ఆక్రమణలకు సొమ్ము చేసుకున్నారని నల్లపరెడ్డి సోదరులమీద వారు ఆరోపించారు.

ఈ ఆరోపణలను తెలుగుదేశం పార్టీ మెంబరు సభ్యుడు శ్రీ షర్వంపల్లి పెంచలయ్య శాసనసభ్యుడు శ్రీ భోగిమల్లయ్య ఖండించారు. జనార్ధనరెడ్డిమీద పాడిందేపాటగా నల్లపరెడ్డివారు ఆరోపించిన అవినీతి ఆరోపణలను తిరిగి వారిపైనే కొత్తగా పేర్చారట. పైగా ఎన్.పి. తరఫునవారు వకాల్తా పుచ్చుకొని, ఆయన రాజకీయాలలో తమ కుటుంబానికి సహాయపడ్డారని తరగతి చేసుకున్నారని దాదాపు దుయ్యబట్టారట.

దానిపై ఎం.పి. వనం పెంచలయ్య మళ్ళీ సవాల్ విసిరారు. తాము చేసే ఆరోపణలలో నిజం లేదని కదా తెలుగుదేశీయులంటున్నారు; సరే, అందుకొక న్యాయవిచారణ సంఘాన్ని నియమించి నిరూపించమనండి. నిజమేమిటో తేలిపోతుందని అంటున్నాడాయన. “ఉన్నత న్యాయస్థానం” జీతం వర్తించే సిట్టింగ్ జడ్జిగారి చేత న్యాయవిచారణ జరిపించి తన కొత్త వారసత్వపు మంత్రుల రాజకీయ వివరాలు చేయకపోవాలని ఆయన అంటున్నారు.

దాని. ఎంత రగడంతా న్యాయ విచారణ జరిపించేస్తే దాపులో ఎన్నో దాగిలో తేలిపోతుంది కదా!

అధికార వర్గం

ఇటీవలి కొంతకాలంగా ఖాళీగావున్న డాయింట్ కలెక్టరు స్థానానికి శ్రీ గాబరం వంటి శ్రీ బి.వై.ఆర్. కృష్ణారావును వేశారు. ఆయన 17వ తేది చార్జి తీసుకున్నారు. కృష్ణారావు యువకుడు మంచి అధికారి అనిపేరు.

ఎంత నిర్లక్ష్యం!

ప్రసిద్ధి పొందిన మన విశ్వవిద్యాలయాల నిర్లక్ష్యానికి దారుణంగా బలైపోయిన ఒక విద్యార్థి కథ విచారకరం!

కోవూరు తాలూకా నాగమాంబాపురం మునసబు శ్రీ కె. ఎస్. కె. శర్మ కుమారుడు కె. శ్రీనివాసన్ వి. ఆర్. కాలేజీ బి. ఎ. విద్యార్థి; పోయిన ఏప్రెల్ లో బి. ఎ. ఫైనల్ ఇయర్ పబ్లిక్ పరీక్షలు రాశాడు. ఫలితాలు వచ్చాయి. ఫస్ట్‌క్లాస్‌లో పాసవుతాడనుకున్న శ్రీనివాసన్ ఫెయిలయ్యాడు. కొన్నిటికి మార్కులే రాలేదు. ఎకనమిక్స్‌లో 29 శాతం వచ్చినట్లు అందులో వుంది. శ్రీనివాసన్ కు సందేహం కల్గి, రివాల్యుయేషనుకు పెట్టుకున్నాడట. అందులో 43 శాతం మార్కులు వచ్చాయి. దాంతో అతను ఫస్ట్‌క్లాస్‌లో పాసయ్యాడు.

ఈ తరంగంలో జరిగే నరికి అక్టోబరు వచ్చేసింది; అంటే విద్యాసంవత్సరంలో ఒక టరమ్‌ దాటి పోయిందన్నమాట. అందువల్ల ఈ సంవత్సరమంతా పాపం శ్రీనివాసన్ పై చదువులకు వెళ్లే అవకాశం లేక ఇంట్లో కూర్చోవలసి వచ్చింది.

మన విశ్వవిద్యాలయాలు ఎంత బాధ్యతారహితంగా పేపర్లు దిద్దుతున్నారో దీన్నిబట్టి తెలుస్తుంది. వారి నిర్లక్ష్యంవల్ల ఆ విద్యార్థికి తరంలో ఒక సంవత్సరం వ్యర్థం అయిపోయింది; అతని తల్లిదండ్రులకు ఒక్క సంవత్సరం వెనక బడిపోయింది.

సారస్వత దీపం ఆరిపోయింది!

“వేనాల్లి శిలాన వెలిగిన్న జ్యోతి మిణుకుమిణుకుమని ఒకసారి ఆరిపోయింది!” అవేను సారస్వతమూర్తి. అపార పాండితీ విభవుడు శ్రీ దీపాల పిచ్చయ్య శాస్త్రి 17 తేది రాత్రి కావలిలో కాలధర్మం చెందారు. ఆయన వయస్సు 8 సంవత్సరాలు. ఇటీవల కొంతకాలంగా అస్వస్థతతో కావలిలో కుమారుడు, జనార్ధనరావు భారతి అధ్యాపకుడు శ్రీ దాదా కృష్ణమూర్తితో ఉంటుండేవారు.

పిచ్చయ్య శాస్త్రిగారు సారస్వత పెన్నిధి. ఆయన ఎంతటి పండితుడో అంతటి విమర్శకుడు; ఎంతటి విమర్శకుడో అంతటి కవి. ఆయన సంస్కృతంలో మంచి రచనలు చేశారు. ఆంగ్ల భాషలో రచనలు చేశారు. ఎంతో రమ్యమైన దరిమార్గం. ఆంధ్రమహాభారతం, ఆయన కవితలు మెచ్చుకునే నెల్లూరు గలివానులు చేశారు. స్వాతంత్ర్యోద్యమంలో ఆయన రచించిన ‘స్వతంత్రత’ అనే కావ్యాన్ని బ్రిటిష్ ప్రభుత్వం నిషేధించింది. ఆ కావ్యాన్ని ‘జమీన్‌రైతు’ జనకుడు రామానాయుడుగారి పేర అంకితం చేశారు.

శాస్త్రిగారికి ప్రాచీనాంధ్ర సాహిత్యం కరతలామలకం. మహాభారత భాగవతాలే శిరోధార్యం. వేమకూర వేంకట కవి “సారంగధర” వ్యాఖ్య. సాహిత్య పరిశోధన విమర్శనా గ్రంథాలు. ఆయనకు సాహిత్యరంగంలో గుర్తింపు కల్గించాయి. ఆంధ్ర సాహిత్య అకాడమీవారి మహాభాగవత సంపాదకవర్గంలో ఆయన చేసిన కృషి గొప్పగౌరవాన్ని సంతరించింది. భాగవత పరిష్కరణలో ఆయన సాధించిన కౌశలమే కాకుండా పాండిత్యానికి ఒక గొప్ప దాఖలు. శాస్త్రిగారు నెల్లూరు జిల్లా వలమూలలా వర్ధిల్లింది ఎన్నో బిరుదులు పొందారు. ‘చాటుపద్య రత్నాకరం’ ప్రచురించారు.



శాస్త్రిగారి స్వస్థలం గుంటూరు జిల్లా కూచనపల్లి. దాదాపు అరశతాబ్దం క్రితం నెల్లూరువచ్చి, ఇక్కడే స్థిరపడిపోయారు. కొంతకాలం వి.ఆర్. హైస్కూల్లో తెలుగు పండితుడుగాకూడా పనిచేశారు. ఆ రోజుల్లో వేదం వేంకటరాయశాస్త్రి, దువ్వూరి శాస్త్రి, మద్దాళి వంటి సాహిత్య సమకాలీకులలో వేదంవారి శిష్యులను ఎదుర్కొని వారి వాదాన్ని వమ్ము చేశారు. సత్యం చదువరలో పిచ్చయ్యశాస్త్రిగారి ఒడుపు మరొకరికిరాదు. తిరుపతి వేంకట కవులకు ఏకలవ్యశిష్యుడుగా వారి కావ్యాలను అద్భుతంగా చదివి సభలను రంజింపజేసేవారు. ఉపన్యాసం పరవశింపజేసింది. మధురమధుర సున్నితమైన హాస్యోక్తులువినుకుంటూ మనోజ్ఞంగా సాగేవి కంఠ మాధుర్యం, వాక్చమత్కృతితో ఆయన ఎంతటి సభనైనా గోష్ఠినైనా ఆకట్టుకోగలిగేవారు. విమర్శవస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టేవారుకారు; వారిలో ఎవరికీ జంకేవారుకారు.

శాస్త్రిగారు అందుకోని సన్మానాలు లేవు. సాహిత్య అకాడమీ విశిష్ట సభ్యత్వంతో సన్మానించింది. సాహిత్యసంస్థలు, ప్రభుత్వం ఎన్నోసార్లు సత్కరించాయి. ఇవే అంతకంటే గొప్ప గౌరవం ఆయన అర్హులు. విశ్వవిద్యాలయాలు డాక్టరేట్ ఇవ్వదలచినా, ‘కళాప్రపూర్ణ’ తోనో ఆయన్ను సత్కరించక పోవడం ఒక్క చేకొరత. విమర్శకులెంతమందైనా రావచ్చు పోవచ్చు; పండితులెందరైనా పుట్టవచ్చు గిట్టవచ్చు. కానీ మరొక దీపాల పిచ్చయ్యశాస్త్రిని మాత్రం ఇక చూడలేము. ఆ మహనీయుని స్మృతికి ఇదే మా నివాళి.

అతని హత్య– ఆమె మానభంగం!

-కోవూరు తాలూకా పోతిరెడ్డిపాలెంలో 19 తేది రాత్రి జరిగిందీ ఘోరం. నారాయణ (40) అనే అతణ్ణి చంపారు; అతని కుటుంబానికి చెందిన వంగిరి రోశమ్మను మానభంగంచేశారు,

ఇద్దరూ తిరుమూరు బలరామరెడ్డిగారి కోళ్ళఫారంలో ఉంటారట నారాయణ కమ్మకులస్థుడు; రోశమ్మ యానాదిస్త్రీ అట. తనకంటే వయస్సులో పెద్దదైన రోశమ్మతో నారాయణ పదిపన్నెండు సంవత్సరాలుగా కలిసి వుంటున్నాడట,

మొన్న రాత్రి 11 గంటలప్పుడు వచ్చిన వ్యక్తులు కోళ్ళఫారంలో దొంగతనానికి యిద్దర్నీ చంపుతామని బెదిరించారట. వాళ్ళలో ఒకడు రోశమ్మను కోళ్ళఫారం వెనక్కి ఎత్తుకపోయి మానభంగంచేశాడట, తక్కిన ముగ్గురు నారాయణను బంధించి. ఆ తర్వాత అరవలేని నరికి కత్తిపోటుకి పారిపోయారట అన్నట్టే ఒకరు రోశమ్మ రెండోసారి మానభంగంచేశాడట; ఐతే అందుకు నారాయణ ఒప్పుకోకపోవడంతో అతణ్ణి అతని అనుచరులంతా కలిసి ఇతని దాడికి పాల్పడ్డారట,

ఆ పెద్దలో ముగ్గురు పోలీసులు గుర్తించారు; కానీ యింతవరకూ ఎవర్నీ అరెస్టు చేసినట్లు లేదు.

ముద్దాయి పెంచలయ్యను హతుడు రమణయ్యను ఏదో తగాదాలో చేసిన ఆ కక్షతో ఈ హత్య జరిగిందని ప్రాసిక్యూషన్ కథనం,

ఇందులో ప్రాసిక్యూషన్ తరఫున అడిషనల్ పి.పి. శ్రీ.ఇ.వి. శర్మ. ముద్దాయి తరఫున శ్రీ వి.వి. సుబ్బారామయ్య శ్రీ ఒ. అబ్బయ్యరెడ్డి వాదించారు,

ఎనిమిదిమందికి జీవిత ఖయిదు

గూడూరులో పోయిన సవంబరు 11 తేదిన సి. వెంకటరమణయ్య అనే వారి జరిగిన హత్యకేసులో నేరంమోపబడిన ఎనిమిది మందికి జీవిత ఖయిదు విధిస్తూ అడిషనల్ జిల్లా జడ్జి శ్రీ ఎ. వెంగళరెడ్డి 18 తేది తీర్పుచెప్పారు. శిక్షపడిన ముద్దాయిలు- పి. పెంచలయ్య, పి. హనుమంతు, ఎ. నగయ్య, ఎల్. వెంకటరమణయ్య, బి. వెంగయ్య, ఎల్. వేణు పి. రమణయ్య, పి. నాగేశ్వరరావు పీరంరమణయ్య హరిజనులే, మొదట

నెల్లూరు బజారు

మొలగొలుకులు పుట్టి		1850-00
బి.ఇ.టి. 2508	..	1600-00
2508	..	1375-00

కర్నూలు ప్రి సబ్‌జడ్జి కోర్టులో
E. P. No. 14 of 1982
S.C No. 17 of 1979

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కర్నూలు –పిటీషనరు (D. H. R.)
కె హనుమక్క W/o.లింగన్న సాకిన కె నాగలాపురం. కర్నూలు తాలూకా ఈ రెండింటిలోని 1st రెస్పాండెంట్

తాలూకా చెల్లింపు వాలాపా స్థిరాస్తి వేలం నకుగాను 27–10–83 తేదిన ఉ. 11 గం. కు వాయిదా వున్నది. అవసరంగల వారు కోర్టుకువచ్చి వేలంలో కొనవలెనని ఇందువలన 1st. R 8/A కు యావన్మందికి తెల్పడమైనది.

–: షెడ్యూలు :–

కర్నూలుజిల్లా, కర్నూలు తాలూకా, కర్నూలు సబ్ డి. లో చేరిన కురవ నాగలాపురం గ్రామంలోని 1st రాయాకు స్థిరాస్తి వివరం:

S. No 9/1 యు1-00ల్లు 0-405 Hectors శిస్తు రు 2.00 లు ఇందుకు చెక్కుబందిః- తూ. చిన్నయ్య భూమి, ప. క్రిష్ణమూర్తిభూమి, ఉ. తలారి క్రిష్ణప్ప భూమి, ద. చిన్నయ్యభూమి,

దర రూ. 400-00 లు

వేలం వాయిదా తే 27-10-83 ది

–కె. రామకృష్ణరావు పిటీషనరు, అడ్వొకేటు


అమరావతి
గ్రూప్ ఆఫ్ రెస్టారెంట్స్

మేము మెంగుళూరు ఇంకా కొన్నిఇతర పట్టణాల్లో క్రొత్తగా రెస్టారెంట్లను ప్రారంభిస్తున్నాము. అందులో పనిచేయుటకు ఈ క్రింది ఉద్యోగములకు అభిలాష, ఉత్సాహము, తగిన విద్య, సర్వీసువున్నవారు తమ తమ అర్హతలను తెలుపుతూ పూర్తి వివరములతో మా దరఖాస్తులను పంపవలసిందిగా కోరుచున్నాము.

ఉద్యోగము	అర్హత
1. స్టీవార్డ్స్:	డిగ్రీ
2. అకౌంట్స్ అసిస్టెంట్స్:	బి. కాం
3. వెయిటర్స్:	పి యు.సి., ఇంటర్, ఎస్ ఎస్.సి.,

మేనేజర్,
అమరావతి గ్రూప్ ఆఫ్ రెస్టారెంట్స్
నెం. 1. కతెడ్రెల్ రోడ్
మద్రాసు-600 086

Bumper Off-Season Discount



Kelvinator
REFRIGERATORS
SALES AND SERVICE

ఆథరైజ్డు స్టాకిస్టు:
సాయినాథన్ & కో.,
ట్రంక్‌రోడ్, నెల్లూరు. ఫోన్: 5078

ఇల్లు అమ్మబడును

నెల్లూరు బాలాజీనగర్ మెయిన్ రోడ్డు డాక్టర్ కృష్ణారెడ్డి ఇంటి ఎదురుగాగల పొడుగు 25 అంకణములు వెడల్పు పొడుగు 14 అంకణములు మిద్దెయిల్లు అమ్మబడును.

గోలి బలరామయ్య
కట్టెంపూడివారివీధి
వంకపేట మార్కెట్ ఎదురుగా, నెల్లూరు

సంస్మరణ



పెగ్గట్రాజు నర్మద
జననం : 18-1-1961
మరణం : 19-10-1978

నీవు మమ్మువీడి పోయి 19-10-83 తేదికి ఐదు సంవత్సరములు పూర్తి అవుతున్నప్పటికి నీ మధుర స్మృతులు మాలో ప్రతిక్షణం మెదులుతూనే వున్నాయి. నిన్ను మరవలేని పరిస్థితిలో నీ ఆత్మజ్యోతి కిదే మా హృదయాంజలులు.

ఇట్లు
అమ్మ, అన్న, చెల్లెలు.

కోవూరు డి॥ ము॥ కోర్టులో
I. A. 632/83 O.S. 150/83
దొన్నా అదిశేషయ్య —వాది
ఎ. మస్తానయ్య వగైరా—ప్రతివాదులు
5 శ్రీ కొప్పాం శినయ్య S/o. పీరయ్య
6. శ్రీ చిక్కుడం బ్రహ్మయ్య S/o. శ్రీ మస్తానయ్య కోవూరు నెల్లూరు జిల్లా.

వాది మీమీద యింజక్షన్ పిటీషను దాఖలు చేసివున్నందున మీరు పై కోర్టు వారి ఎదుట 31-10-83 తేది ఉదయం 10 గం॥కు హాజరై మీ వాదన తెల్పుకొనవలసినది లేనిచో మీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

—అక్కా అశోక్‌కుమార్ రెడ్డి
వాది అడ్వొకేటు

In the Court of the
Dist. Munsif Ananthapur
S C. No. 3/83
P. Venkata Ramudu - Plaintiff
Honturappa —Defendants
Notice to defendant

పై దావా పై కోర్టునందు ప్రతివాది హాజరగుటకు 31-10-83 తేదిన వున్నది. ఆ దినము ఉదయం 11 గం॥కు స్వయముగా గాని లేక వకీలుద్వారా గాని హాజరు కావలయును. అట్లు హాజరుకాని యెడల దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

—పి. కృష్ణారెడ్డి,
వాది వకీలు.

హైదరాబాదు లేఖ (మొదటిపేజీకొరవ)

పించవని ఆమె పత్రికా ప్రకటన చేస్తానని ప్రకటించి మరో అడుగు ఆయనముందుకు వేశారు. ఈ విధంగా తుఫాను సహాయక కార్యక్రమాలకు కూడా రాజకీయాల మలినం అంటుకుంది.

ముఖ్యమంత్రి తుఫాను సహాయక కార్యక్రమాలకు కేంద్రంనుంచి నిధులు పొందడంలో అనుసరిస్తున్న వైఖరిని తెలుగుదేశంపార్టీలో ఒకవర్గం విమర్శిస్తున్నారు. ప్రత్యేకించి శ్రీ నాదెండ్ల భాస్కరరావు వంటివారు కేంద్రంతో ఘర్షణపడకుండా రాష్ట్ర ప్రయోజనాలు సాధించుకొని తమిళనాడులో మాదిరిగా అభివృద్ధి చేసుకోవాలని ముఖ్యమంత్రికి ఎప్పటినుంచో చెబుతూవస్తున్నారు. అంతే ఆయన ఆవేశపడ్డంతోకూడా ప్రతిపక్షనాయకులతో కలసి ప్రచారం చేపట్టాలని కలలుగంటున్నారని వారు విమర్శిస్తున్నారు. అయితే శ్రీనగర్ సమావేశం తర్వాత ముఖ్యమంత్రికి ఆ ఆశకూడా పోయిందని; దేశంలో ఇందిరాగాంధికి ప్రత్యామ్నాయ శక్తిగా ప్రతిపక్షపార్టీలేవీ అవతరించలేవన్న కఠోరసత్యాన్ని గుర్తించడానికి ముఖ్యమంత్రి మానసికంగా సన్నద్ధమౌతున్నాడని ఆవర్గాలవారు చెప్తున్నారు. ముఖ్యమంత్రికి, కేంద్రానికిఅప్పుడే పొత్తు కుదిరిందని చెప్పడం సరికాదుగానీ అయితే కేంద్రంతో ప్రత్యేకించి శ్రీమతి గాంధీతో మంచిగా ఉండాలన్న తలంపు ముఖ్యమంత్రికి ఏర్పడిందని ఈ వర్గాలవారు వివరిస్తున్నారు. ఈ ప్రయత్నంలో భాగంగానే ముఖ్యమంత్రి ఆర్థికమంత్రి నాదెండ్ల భాస్కరరావుతోకూడా ఇప్పుడు మరింత సన్నిహితంగా వ్యవహరిస్తున్నాడనితెలుస్తున్నది ప్రధాని శ్రీమతి గాంధీ వచ్చినపుడు ఆమెతోపాటువరదప్రాంతాల పర్యటనకు వెళ్ళే రాష్ట్రప్రభుత్వ బృందంలో భాస్కరరావు ఉండడం రాజకీయ పరిశీలకులకు ఆశ్చర్యం కలిగించింది. సాధారణంగా ఆ పర్యటనలో ముఖ్యమంత్రితోపాటు రెవిన్యూమంత్రి ఉండడం సాధారణంగా ఉండే రివాజు. కాని ఈ సారి రెవిన్యూమంత్రితోపాటు ఆర్థికమంత్రినికూడా తీసుకొనివెళ్ళారు. ప్రధాని పర్యటన తర్వాత జరిపిన పర్యటనల్లోకూడా ముఖ్యమంత్రి ఆర్థికమంత్రిని తీసుకొని వెళ్లడం మరింత విశేషంగా భావిస్తున్నారు.

సమితి ఉపఎన్నికలు
(4 వ పేజీ కొరవ)

పుడుగా వుండవచ్చుకానీ, చంద్రశేఖర రెడ్డి మాత్రం అధికంగా వున్నాడని అంటున్నారు. పైగా చంద్రశేఖరరెడ్డి కుమారుడు హరనాథరెడ్డికి సమితి అధ్యక్షుడు కావాలని బలాటంగా వుందని కూడా వినవస్తూంది; అందుకు చంద్రశేఖరరెడ్డి మద్దతుకూడా ఉందని అంటున్నారు అది శ్రీనివాసులరెడ్డికి యిష్టం లేదట. మనస్సులో అన్న కుమారుడికి అధికారం కట్టబెట్టడం ఇష్టం లేకున్నా, పైకిమాత్రం తమకుటుంబం గోనే పదవు లన్నీవుంచుకుంటే అమరవర్గంలోఅసంతృప్తి వస్తుందనే కారణం చూపుతున్నారంటారు.

వెంకటాచలం సమితిఎన్నిక కోటలో ముడిపడివుంది. పెద్దమ్మాయికి పెళ్ళి చేయకుండా చిన్నమ్మాయికి ఎట్లాచేస్తాం? రెండూ ఒకే సారి జరగాలి; అంతదాకా వెంకటాచలం ఆగాలి. వెంకటాచలం సమితి అధ్యక్షస్థానం హరిజనులకు కేటాయించింది; అహక్కా వారు అనుభవించలేక పోతున్నారు. ఇక్కడ టి.పి. చేర్మన్ గా డాక్టర్ రాం చెన్నయ్య లోంటి ఎట్లా వుంటుందో చూడాలి. ఆయన తన సొంత అభ్యర్థిని తెచ్చుకోడానికి ప్రయత్నించవచ్చు; అందుకు వల్లపరెడ్డివారి మద్దతు నేంచవచ్చు. రాచెన్నయ్య వెంకటాచలం సమితి అధ్యక్షుడుగా ఎన్నిక కావడానికి రాము కారణం గనుక, ఉపఎన్నికలో కూడా తమ అభ్యర్థి రావాలని అనంవారు కోరుకోవడంలోనూ దేవలబేమీ లేదు, ఈ రెండువర్గాలమధ్య టగ్ ఆఫ్ వార్ కాబోతుంది వెంకటాచలం ఉపఎన్నిక.

ఇక రెంటూకాక, ఇప్పుడు అయ్యపరెడ్డి మరణంతో కావలి సమితికికూడా ఉపఎన్నిక అవసరం ఏర్పడింది. ప్రస్తుతానికి ఉపాధ్యక్షుడు బుడంగుంట వెంకురెడ్డిగారే ఇన్‌చార్జి అధ్యక్షుడుగా వ్యవహరిస్తారు. వెంకురెడ్డి యానాదిరెడ్డి వర్గీయుడట. సమితి సభ్యుల్లో యానాదిరెడ్డి వర్గానికి 60 శాతం బలం వుందని. వెంకారెడ్డి మీద అవిశ్వాసం మోపి దించెయ్యాలనే ఆలోచన అప్పుడే కావనసభ్యుడు వెంగళరావు తదితర తెలుగుదేశీయుల్లో ఉన్నా, అది జరిగే అవకాశాలు లేవంటున్నారు. పైగా అయ్యపరెడ్డి వర్గీయులుకూడా యానాదిరెడ్డి వర్గాన్నే బలపరచేట్టున్నారు. కాబట్టి ఉపఎన్నికలు జరిగేవరకు వెంకారెడ్డికి ఢోకా ఉండదు ఉపఎన్నికలు జరిగితే పరిస్థితి ఏమౌనో అన్నట్టుండడం కావలి రాజకీయాలలో తప్పనిసరికదా?

ఇంకాకూ ఉప ఎన్నికలు నెలాఖరులో కూడా జరగవట. తుఫాను కారణంగా మరికొంతకాలం పొడిగించబోతున్నామని పంచాయితీ మంత్రి ప్రకటించారు అదీ సంగతి.

జనవాణి
(3 వ పేజీ కొరవ)

కోసం నిర్మించిన భవనమట. ఖాళీగా వున్న ఆభవనం ఆదరువులకు, త్రాగుబోతులకు నిలయంగా తయారైంది.

స్వంత భవనాన్ని పాడుబెట్టుకొని, మూలాపేటలో నెలకు రూ. 900 లు బాడుగకు ఒకయిల్లు తీసుకొని అందులో హాస్టల్ నడుపుతున్నారు. దీనివల్ల ప్రభుత్వానికి నష్టంకల్గడమేకాక, విద్యార్థులకు కేటాయించే నిధులెగ్గి, వారుకూడా నష్టపోవడం జరుగుతూంది. ఇదంతా కొంతమంది ప్రయోజనంకోసం చేస్తున్న కుంభకోణం అనిపిస్తుంది. స్వంతభవనం వున్నా దాన్ని వినియోగించుకోవక, బాడుగయింట్లో హాస్టల్‌ను నిర్వహిస్తున్న సాంఘికసంక్షేమశాఖ అధికారులపై ప్రభుత్వం ఏ చర్యా తీసుకోకపోవడం గమనార్హం.

నెల్లూరు -జి. ఆర్. అంబేడ్కర్

మేముమీరు
(3 వ పేజీ కొరవ)

'పనే' గారన్నట్టు ఆ నాంగు పాత్రలను యింకా సూక్ష్మంగా విశ్లేషించి పరిశీలించవచ్చు. కాని ఆ పరిశీలన సాహితీ మగతులకు మాత్రమే రుచిస్తుందనే అభిప్రాయంతో స్థాలీపులాకన్యాయంగానే ఆ నాలుగు పాత్రలను పరిశీలించి, వారి ప్రధాన తత్త్వాలను సామాన్యులకుకూడ తెలియజేయాలనే ఉద్దేశ్యంతోనే ఆవ్యాసం వ్రాయడం జరిగింది. ఆధునిక కవితా ప్రపంచంలో నాయని, నండూరి, రాయప్రోలు కవులేగాక, మరెందరో ప్రముఖులైన వారున్నారు. వారు చిత్రించిన రమణీయమైన స్త్రీ పాత్రలూ ఉన్నవి. వేదకాలంనుంచి భారతదేశంలో స్త్రీకున్న స్థానాన్ని పరిశీలిస్తూ ఆయా కవులు చిత్రించిన స్త్రీ పాత్రలు, వారి భిన్న తత్త్వాలు, సమాజంలోని వారిస్థానం మొదలైన విషయాలమీద పరిశోధన గ్రంథం వ్రాయవచ్చు. ఆ విషయంమీద పరిశోధన జరుగుతున్నదికూడ.

కావలి -డాక్టర్ జె.వి.సుబ్బరాయుడు

పంచాంగం

స్వాతికార్తె

24-10-1983 సోమ రాత్రి 11-21 నిముషములకు స్వాతికార్తె ప్రవేశము. సువృష్టి.

వర్షయోగము

ఈ ఆశ్వయుజ మాసములో అమావాస్య ప్రాంతమున హెచ్చుగాలులతో కూడిన వర్షములుపడుటకు సూచనలు గలవు.

అక్టోబరు తిధులు

22 శని బ.పాడ్యమి రా. 3-30 గం.వ
23 ఆది విదియ రా. 3-19 ..
24 సోమ తదియ రా. 3-06 ..
25 మంగళ చవితి రా. 1-51 ..
26 బుధ పంచమి రా. 12-35 ..
27 గురు షష్ఠి రా 10-42 ..
28 శుక్ర సప్తమి రా. 8-57 ..

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

రైసుమిల్లు లీజు/అమ్మకము

నెల్లూరు టవున్ మూలాపేట, వాకర్సు రోడ్డులో (చెరువుదగ్గర)వుండు శ్రీ జయలక్ష్మి రైసుమిల్లు, (రబ్బరు రోలర్స్ షెల్లర్, డబల్ కోనులు మంచి రన్నింగు కండిషనులో వున్నది) లీజుకుగాని అమ్మకమునకుగాని ఇవ్వబడును. వివరములకు :

టి. వెంకటసుబ్బయ్య
ఆడిటరు
కోనేటిమిట్ట, మూలాపేట, నెల్లూరు-3.

శ్రద్ధాంజలి



అయ్యో,
11-10-83 మంగళవారం
మా తండ్రిగారైన
శ్రీ గూడూరు
వెంకట్రామిరెడ్డి
స్వర్గస్తులైనారు.

వారిపవిత్రాత్మకు శ్రద్ధాంజలిఘటిస్తున్నాము. వారి ఉత్తరక్రియలు 29-10-83 శనివారం నిలుపు, 30-10-83 ఆదివారం పందిరి 31-10-83 సోమవారం ఎత్తురేవు చిన్నచెరుకూరులో జరుగును కాన తెలుపవలెనైనది.

ఇట్లు,
గూడూరు వెంకటనారాయణరెడ్డి



OFF - SEASON PRICE
ALLWYN
REFRIGERATORS
(LIMITED STOCKS)
—: CONTACT :—
AUTHORISED MAIN DEALERS & SERVICE CONTRACTORS
బాబు ఎలక్ట్రానిక్స్ - కాపువీధి - నెల్లూరు ఫోన్ : 4212

సింగపూర్‌లో సిల్క్‌స్మిత పని పట్టించారట!

స్మిత అనే అమ్మాయి వరహారదాల తెలుగుబిడ్డ. ఆ అమ్మాయిని ఏలూరు. సినిమాల్లో అవకాశానికి ఆమెవడ్డకంటాలు ఋప్పీ అప్పీ కావు. తెలుగువారు ఆమె ముఖాన్ని కూడా చూడలేదు.

అలాంటిది 'వండిచక్రం' (తెలుగులో మరావాడొంగ) తమిళచిత్రంలో విపాత్రతో తమిళనాడులో మోతమోగించింది. ఇవ్వా దామె నటించని తమిళచిత్రాలు చాలా తక్కువ. తెలుగులో కూడా ఆమె పాప్యులర్ అయింది.

ఆమెను యిటీవల సింగపూర్‌కు ఆహ్వానించారు. అక్కడ కొందరు ఎం. ఎస్. విశ్వనాథం వంగీత విభావరిని ఏర్పాటు చేస్తూ స్మితను కూడా రమ్మన్నారు ఎం. ఎస్ తోటాటు బాలసుబ్రహ్మణ్యం, వాణీజయరాం, కైలాసం కూడా వెళ్ళటంలేదని ఎం.ఎస్.తో బాటు ఇద్దరు ముగ్గురు తచ యితరు వెళతున్నారని తెలిసి. స్మిత మానుకుందామనుకుంది. కాని విశ్వనాథంమాటమీద ఆమె వెళ్ళింది.

★ కొలను బ్రహ్మానందరావు ★

వస్తున్నారని స్మితకు చెప్పారు. ఆమె తమ్మంటే వస్తానని రంగస్థలంమీద డ్యాన్స్ చేయమంది. నిర్వాహకులు వస్తే వన్నారు. కాని ప్లేబ్యాక్ గాయకులెవరూ సింగపూర్‌లో విభావరి జరిగింది: అక్కడి మంది మలయా వెళ్ళాలని, అక్కడ డ్యాన్స్ చేయాలని స్మితను నిర్వాహకులు అడిగారు. ఆమె అంగీకరించక, తాను మద్రాసుకు వెళ్తానన్నది. కాని ఆమె ప్యాస్‌పోర్టు, టిక్కెట్ కూడా ఆమెకు యివ్వక మలయా వస్తేనే యిస్తామన్నారట. ఆ పరిస్థితుల్లో బృందంలోని ఒక తచయిత స్నేహితుని వహాయంవల్ల ఆమె నిర్ణయించబడిన తేదీకన్నా ముందుగానే మద్రాసుకు చేరగల్గింది.

సింగపూర్ మలేషియాలకు సినిమా నటీనటులను అక్కడి తమిళులు తీసుకు వెళ్ళటం. అక్కడ వారిని యిబ్బందులకు గురిచేయటం అప్పుడప్పుడు జరుగుతూనే ఉంటుంది. అయినా వెళ్ళుతూనే ఉంటారు. ఎందుకోమరి!

భానుచందర్ సంగీత దర్శకుడైతే...!

ఈవారం యిద్దరు వర్ధమాన హీరోలు పాత్రికేయులను సమావేశపరచి తమతమ వివరాలను అందజేశారు.

అక్టోబరు 8 తేదీ సాయంకాలం తన యింట్లో పాత్రికేయులకు స్వాగతం చెప్పారు భానుచందర్. 'ఇక్కడ ఫార్మాలిటీస్ ఏమీలేవు. సరదాగా కూర్చుని మాట్లాడుకుందామనే మిమ్మల్ని పిలిచా' నన్నారు భానుచందర్.

భానుచందర్ తొలిచిత్రం 'మనవూరి పాండవులు'. అందుకే నాకుగురువు బాపు గారు. నన్ను ప్రోత్సహిస్తూ, సలహా లిస్తూ వారు దారిచూపుతున్నది కోడి రామకృష్ణ' అన్నారాయన.

భానుచందర్ తండ్రి మాస్టర్ వేణు గొప్ప సంగీతదర్శకుడు. ఆయన చనిపోయి పెండేళ్ళవుతుంది. "నేను కొంత మంది మిత్రులతోకలిసి అమెరికాలో బిజినెస్ పెట్టాలనుకున్నాను. మావాన్న గారుకూడా సరేనన్నారు. కాని ఇంతలోనే ఆయనకు కడుపులో కేన్సర్ వచ్చింది. ఆ పరిస్థితుల్లో ఆయన్ను వదలి వెళ్ళటం

—కొరవ 9 వ పేజీలో

బాగా కాపీకొట్టారు!

దేవి-శ్రీదేవి

కాపీగొట్టటంలోనూ సమర్థత ఎంతో అవసరం. కాపీకొట్టకూడా రీతుల్లో తప్పి పోయే గొప్పవిద్యార్థులు లేకపోలేదు. ఇలాంటి మేధావులకోవకు చెందని దర్శకుడు రాజాచంద్ర బహునేర్పుగా గతంలో వచ్చిన ఒకటి రెండు చిత్రాలను కాపీచేసి "దేవి - శ్రీదేవి" చిత్రాన్ని వకవృందిగా ప్రేక్షకులముందు పెట్టేగారు.

వ్యతహాగా చురుకైన భావధార కలిగిన దర్శకుడుగాకవపిస్తారు రాజాచంద్ర.

.. గ్రిద్దలూరు గోపాలరావు ..

చిక్కని వన్నివేశాంతో పట్టు సడలకుండా వరుగెత్తించారు చిత్రాన్ని. చిక్కపడ్డ సమస్యలను విడదీసిన పక్కీగూడా నేర్పుగావుంది.

శ్రీమంతురాలైన దేవిపాత్ర యీ చిత్రానికి తలమానిం ఒకమెట్టు క్రిందికి దిగి తన కంపెనీలో ఉద్యోగిగా చేరిన హరిశ్చంద్రప్రసాద్‌ను వివాహమాడ నిర్ణయించుకుంటుంది దేవి. అదే హరిశ్చంద్రప్రసాద్‌ను ప్రేమించిన శ్రీదేవికి తన దృఢనిశ్చయం చెప్పి హరిని ఒప్పించే బాధ్యత ఆమెకు అప్పగిస్తుంది దేవి. ఇది చిత్రాన్ని మంచి మలుపు త్రిప్పిన ఘట్టం.

తాను వివాహమాడిన హరిశ్చంద్రప్రసాద్ ఎల్లప్పుడూ తనవాడే కావాలని. అన్నివేళలా తన సుఖమేకోరాలని, పరస్త్రీ ముఖం చూడకూడదని భారతస్త్రీగా తన అభిప్రాయాన్ని. భార్యగా భర్తపై తన హక్కును దేవి వెల్లడించిన సంఘటనలు ఆదర్శంగా నిలిచాయి.

తనభర్త మరో స్త్రీ సాంగత్యంలో ఒక బిడ్డకు తండ్రిగా వున్నాడన్న నగ్న సత్యం బహిర్గతమైన విషమక్షణాన దేవి గుండె జ్వలించిన విధానం విశాఖం వరకు దారితీస్తుంది. ఈ హావభావాల వన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి.

కాని- ప్రథమంలో ధైర్యసాహసాలకు మారు పేరుగా వున్న శ్రీదేవి పెండ్లికాకముందే హరిశ్చంద్రప్రసాద్‌కు శరీరాన్ని అప్పగించడం అసహ్యంగా వుంది. అలాగే దేవి కోరికపై హరిశ్చంద్రప్రసాద్‌ను ఆమెకు అర్పించడం త్యాగమనిపించుకుంటుందేమో గాని మొదటినుంచి కత్తిలాంటి పవిత్రత్వం

—కొరవ 9 వ పేజీలో

సుమన్ తెలుగు మాట్లాడితే.!

రెండవది. సుమన్ అక్టోబరు 14 తేదీ మధ్యాహ్నం పామ్‌గ్రోవ్ హోటల్లో పత్రికాప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటు చేసి. లంచ్ కూడా యిచ్చాడు.

స్ఫురద్రూపి అందగాడు సుమన్. తనిప్పటికి నటించిన నాలుగైదుచిత్రాలు విడుదలయ్యాయని, తొలిచిత్రం 'తరంగిణి' సూపర్‌హిట్ కావటం తన అదృష్టమని. ప్రస్తుతం నిర్మాతలకు 1984 పూర్తిగా కాల్‌షీట్స్ యిచ్చానని సుమన్ వివరించాడు.

—కొరవ 9 వ పేజీలో

ప్రశ్నలు-జవాబులు

కామాక్షి —దువ్వూరివారిపాలెం

ఎన్. టి. ఆర్. కు సినిమారంగంలో వున్నంతగౌరవం యిప్పుడు లేకపోవడానికి కారణం?

—సినిమా నటుడుగా ఉన్నప్పుడు ఆయనతో అవసరమున్నవారు మాత్రమే చుట్టూ ఉండేవారు: ప్రజలకు గ్లామర్ ఉండేది. ఇప్పుడు ముఖ్యమంత్రిగా పరిధి పెరిగింది. ప్రజల కాదలన్నిటికీ ఆయనే బాధ్యత వహించవలసివస్తుంది.

> ప్రశ్నలు
>
> ఈ క్రింది చిరునామాకు పంపండి
>
> **Kolanu BramhanandaRao**
> **26 Doraiswami Gramani Street,**
> **Madras-600 026**

ఎం. కాలిని మద్రాసు

ఎన్. టి. ఆర్. తిరిగి సినిమాల్లో నటిస్తారని కొన్ని పత్రికలలో వచ్చింది. అది నిజమేనా?

—అది నిజంకాదు ఆ అవకాశముంటే ఎం. జి. ఆర్. కూడా నటించేవారే.

బి. వి ప్రహ్లాద్ కందుకూరు

సినిమా పరిశ్రమను ఒక బురదగుంట పోలుస్తున్నా. మళ్ళీ అందులోనే దిగాలని

—కొరవ 9 వ పేజీలో

హైదరాబాదులో నెల్లూరు భోజనం

మీరెక్కడకెళ్ళినా నెల్లూరు భోజనం నెల్లూరు భోజనమే! దానికొక ప్రత్యేకత రుచిలో కనిప్పండి. శుచిలో కానివ్వండి. మీకు హైద్రాబాదులో మన నెల్లూరు మాంసాహార భోజనం దొరకలేదనే సమస్య ఇప్పుడులేదు అన్ని ప్రదేశాలకు అందివుచ్చుకున్నట్లున్న మా రెస్టారెంటుకు రాండి.

మీరే చెప్తారు నిజంగా నెల్లూరు భోజనమని

హొటల్ ఇందూ A.C. డీలక్స్

శాకాహార మాంసాహార భోజనశాల

రిజర్వు బ్యాంకు ప్రక్కన :-: సెక్రెటేరియట్ రోడ్డు

హైదరాబాదు



దేశమంతటా ప్రఖ్యాతి గాంచినవి

ప్రతి ఇంటా ఉండదగినవి

ప్రెస్టీజ్

ప్రెజర్ కుక్కర్లు

సేల్స్ అండ్ సర్వీస్ :

బాబు ఎలక్ట్రానిక్స్

కాపువీధి - నెల్లూరు.

ఫోన్ : 42'2



ట్యూబియన్ పంక్చర్‌ప్రూఫ్

పంక్చర్లు, వల్కనైజింగ్ బాధలనుండి పూర్తిగా తప్పిస్తుంది బ్యాలన్స్ చేస్తుంది చల్లబరుస్తుంది మీ టైర్ జీవిత కాలాన్ని పెంచుతుంది

శివారెడ్డి పద్యాలు

ఎవరొచ్చి చేసేది ఏమిలేదు

ఎన్టీరామారావే ఏనాడు అయ్యాడో
ముఖ్యమంత్రి నాడు మొదలు వాళకె
సీతకలలు, మంచివాడె రామారావు
కాకపోతె సైముకలిసినాలు

ఎన్టీఆరుగారు ఎవరొచ్చి చేసేది
ఏమిలేదు మంతా ఏమిగాదు
యింద్యరాగుపదదు యీయింది పెంటెన్ను
ఖన్నవరకు బండమున్న ప్రగతి

ఇందిరమ్మ యిచ్చేదేమూలకొస్తుంది
రామపోమువేస్తు రైఉరార్తి,
ఢిల్లి యిక్కడుంద కాళ్ళుతిప్పుట అంతె
అయ్య ముఖ్యమంత్రి అలోచించు

పాడావు తెలుగుదేశము
ఏదలచ్చెరచ్చె ఢిల్లి యెందుకె బోర్స్టా
నేరాలె చేయమోదిచి
అతమాని యిందిరమను అవమానంలా

లాటరి టిక్కెటుగొన్నా
లాలాస్త్రీ కలిసి కొన్నిలక్షలయిస్తా
మాటంపెమాట, త్యాగము
నాటుపురముకవేసొత్తు నమ్మరు సెపితే

కవికినాకు కొద్దికాంట్రాక్టు యిప్పించు
బ్రదుకుదెరువుజూపి బాగుచెయ్యి,
మిగులవగులవుంటె మీచేతికేయిస్తా
అక్కుబోమ షెంపె కావాలంటె

వచ్చేరినింద బాయము,
యిచ్చినమవే యివ్వకున్న, ఎన్టీఆరూ
తెచ్చుకువంత, ఏదో
యిచ్చివంపు కృతమొనకమొ
ఇందిరగాంధీ!

బియ్యాడి సీట్లు

హరిజనులకు, గిరిజనులకు
వదిపోయిను వున్నసీట్లు వగముకుపైగా
కొరవానరవా వారికే
తిరుపతికివెళ్ళలక్ల తిరకొరంగా

ఇల్లాదేమూవుంటే
పిల్లెత్తుకపొద్దిదమవే, పేదసాకకో
కొల్లటు ప్రతివర్గంలో,
పల్లెలగవి నిగమతవ్వు వస్తదిమువ్వా

ఎన్నాళ్ళకో ఎన్నాళ్ళకో

ఎన్నాళ్ళకో, ఎన్నాళ్ళకో
కమ్మరెరకె యిందిరమ్మ కాపీమంటి,
విన్నది యీ శుభవార్తను
విన్నవే వంజాలుగుండె వీరయ్యండీ

గూండాలను మన్నిస్తే
వందొస్తది దేశమునకు వస్తడిమువ్వా
దండనముఖ్యము సెవనరి,
వేండబద్దకన్న కరువు పుర్పరమన్నా

అయ్యపరెడ్డి

అయ్యో! అయ్యపరెడ్డి
హాయ్యాడ చివితేరిపొయ్యావా, కా
నయ్యేద మృత్యుకాహారి.
యియ్యాదికావలికి అంతొయింతో లోటూ

కూలివాడెగాని, కోటీశ్వరుడెగాని,
చదువుసాములేని దవజెగాని,
ఎంతవాడెగాని ఏటిప్పలోరాను,
తెలుసుకోర! కళ్ళుతెరుసుకోర!

జిల్లావార్తలు

(4 వ పేజీ కొరవ)

లేదు. ఐతే అన్నిటికీ మూడుకి.మీ. రావటం పోవటం అంటే కష్టంగా వుండడం వల్ల, ఇప్పటికి దాదాపు ముప్పాతికభాగం కాలనీ ఖాళీఅయిపోయింది: ఇక మిగిలున్న ఏ 70 కుటుంబాలోకూడా ఖాళీ చేసే ఉద్దేశంలో ఉన్నాయట.

మొదట్లో ఉపాధికల్పిస్తామని, అప్పు వప్పలిస్తామనిచెప్పి వాళ్ళను అకాలనీకి తరలించారట. కానీ మూడేళ్ళయినా ఉపాధీలేదు, అప్పులూలేవు అనలామాట అనుకున్నవారే లేకపోవడంతో కాలనీ వాసులు నిరాశచెంది, ఒక్కొకరే కాలనీ ఖాళీచేస్తున్నారట. కథకు అలోస్త మిగం బోయేట్లుంది.

సీతారామపురం చీకాకు

ఉదయగిరి తాలూకా సీతారామపురంలో రాకపోకలకు అవరోధంగా ఒక వాగు వుంది. మజరాగ్రామాలైన తురకపాళెం హరిజన పాళెంనుంచి సీతారామపురం రావాలంటే ఆ వాగు దాటాలి. నిత్యం రాకపోకలుంటాయి. వర్షాకాలంలో వాగు దాటడం దుర్లభం. ఒక్కొకసారి నడుంలోతు నీళ్ళలోకూడా నడవాల్సివస్తుందట. వాగుకు అవతల కట్టెలుకొట్టుకొని సీతారామపురంలోఅమ్ముకొంటుంటారు. వానాకాలంలో వాగుదాటలేక, చుట్టుతిరిగి రావడానికి అరు కి.మీ. నడచిరావడంకూడా జరుగుతుందట.

ఆ వాగుమీద వంతెన కట్టించడానికి లిపన్ శ్రీ బాలిరెడ్డి రెండు లక్షలు యిస్తా వన్నారట; సమితికూడా కొంతమొత్తం యివ్వడానికి సిద్ధమేనట. ఐనా క్రెడిట్ మంజూరుచేసే దిక్కులేదు. సమితిఅధ్యక్షుడు శ్రీ ఎం వి. నారాయణరెడ్డి యీ బ్రిడ్జి అవశ్యకతనుగూర్చి పదుమార్లు ప్రభుత్వానికి విన్నవించుకొన్నారట; ఐనా ఏలినవారికి దయకల్గలేదు.

గంగవరం కాల్వ

కోవూరు కాల్వనుంచి గంగవరానికి బ్రాంచ కాల్వత్రవ్వకం పూర్తయింది: మొన్న 4 తేదీ గంగవరంరైతు శ్రీ బెట్టి చంద్రశేఖరరెడ్డి లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. కాల్వత్రవ్వకంలో ఎటువంటి అంతరాయాలూ కలగకుండా సహకరించిన పి పి ఎం నాయకుడు శ్రీ జక్కావెంకయ్య, దామరమడుగుసర్పంచ్ శ్రీ గౌస్ మొహిద్దీన్‌లకు గంగవరం రైతులు కృతజ్ఞతలు తెలియచేశారు.

మోపూరు ఘర్షణ

వెంకటగిరితాలూకా మోపూరులో నీటి పారుదలవద్ద కూనేపల్లి చంద్రయ్య, మోపూరు శ్రీనివాసులురెడ్డి అనే రైతులకు వచ్చిన తగాదా చిలికిచిలికి గాలివానయ్యిందని. చంద్రయ్య నీరు పారించుకుంటుండగా శ్రీనివాసులురెడ్డి తన పొలానికి మళ్ళించాడని; ఇద్దరు ఘర్షణవద్దారని: చంద్రయ్యను శ్రీనివాసులురెడ్డి కొట్టాడని ఫిర్యాదు చేశాడు. చంద్రయ్య వెంకటగిరి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

ఇది జరిగిన మర్నాడు శ్రీనివాసులురెడ్డి వర్గానికి చెందిన కొంతమంది చంద్రయ్య వర్గంవారి యిళ్ళమీదికిపోయి, జయంపు రమణారెడ్డిఅనే రైతును బెంగపాకతో కొట్టారని; ఒక స్త్రీపైద దౌర్జన్యంకూడా చేశారని ఇంకొకఫిర్యాదు చేశారు. దాలాయవల్లె పోలీసు దర్యాప్తు చేస్తూంది.

ఈ ఘర్షణలు ద్వేషాలవల్ల ఉభయనాశనంకావడం, పోలీసులు బాగుపడడం తప్ప ప్రయోజనమేమీవుండదని ఎన్నిసార్లు రుజువయినా, మన జనానికి వివేకంకల్గదు.

కుల్లూరు యువజనులు

పొదలకూరు తాలూకా కుల్లూరు రాజపాళెం యువకులు వివేకానంద యూత్ అసోసియేషన్ స్థాపించారు. అధ్యక్షుడుగా శ్రీ ఎ.నారాయణరాజు, ఉపాధ్యక్షుడుగా శ్రీ సిహెచ్ వి. శివయ్య సెక్రటరీగా శ్రీ ఎ. బాలభాస్కరరాజు, జాయింట్ సెక్రటరీగా శ్రీ సిహెచ్. వి నల్లరాజు కోశాధికారిగా శ్రీ ఎ. యాదవి, సహకోశాధికారిగా శ్రీ ఎ సంజీవరాజు ఆర్గనైజర్ శ్రీ డి. బ్రహ్మానందరాజు ఎన్నికయ్యారు.

పదవులు ఆర్భాటంగానే వున్నాయి. మరి గ్రామానికి ఏమిమేలు చేస్తారో చూడాలి.

ఆదూరు ఆస్పత్రి

వాకాడు తాలూకా ఆదూరులో దాదాపు అరవయ్యేళ్ళుగా ఒక ఆస్పత్రి వుంది. అది యిటీవల సంవత్సరంగా డాక్టరు లేక,మందులు లేక, అధ్వాన్నంగావుందని ఒక గ్రామస్థుడు రాస్తున్నాడు. డాక్టరు ఉల్లొవుండట: నెంకొకసారివచ్చి జీతం మాత్రం పుచ్చుకొనివెళ్తారట. అస్పత్రిలో ఎవరోఒక ఫ్యూన్‌కాలోయి వున్నాడట. అతనే డాక్టరుగా, కంపౌండరుగా, నర్సుగా. దాయీగా నటిస్తుంటాడట.

ఇటీవల బి.డి.ఓ. తనిఖీచేసి పోయాడట అప్పుడూ డాక్టరు లేడట. ఐనా యింతదాకా ఏ చర్యా తీసుకోలేదని ఆ గ్రామస్థుడు వాపోతున్నాడు. అంతేకాదు; అయనొక సూచనకూడా చేస్తున్నాడు. ఎందుకంటీ ఈ దండగమారి అస్పత్రి కొక భవనం? స్కూలు వడిపోయేట్లుంది; ఈ అస్పత్రి ఎత్తేసి భవనాన్ని స్కూలుకిచ్చేస్తేపోదా అంటున్నారు. అంత విరక్తిచెందివున్నారు గ్రామస్థులు!

కోవూరు టెలిఫోన్ విస్తరణ

కోవూరు టెలిఫోన్ ఎక్సేంజి వందలైన్లనుంచి 200 లైన్లకు విస్తరించారు. నెల్లూరు డివిజనులో అందరికంటే సీనియర్ ఉద్యోగి అయిన శ్రీ బి. పురుషోత్తంచేత 18 తేదీ ప్రారంభోత్సవం జరిపించారు. తిరుపతి టెలికమ్యూనికేషన్స్ డైరెక్టరు శ్రీ ఎ. ఎన్. జనార్దన సభలో పాల్గొన్నారు.

ఈ విస్తరణవల్ల కోవూరు టెలిఫోన్ల నెంబర్లు రెండు అంకెలనుంచి మూడు అంకెలకు మారాయి. 10 నుంచి 49 దాకా నెంబర్లకుముందు 2 చేర్చుకొంటే కొత్త నెంబరవుతుంది. 50 నుంచి 99 దాకా నెంబర్లకు 3 చేర్చుకోవాలి. నెల్లూరికి ఫోన్‌చేయాలంటే ముందు 8 డయల్ చేయాలి.

అంతా బాగానేవుంది. కానీ అవసరమైన పనివుంటేమాత్రం ఫోన్‌చేసుకుంది, అంతకంటే నడచివెళ్ళావడం మేలు!

యువతి హత్య?

అల్లూరువద్ద బీరంగుంటలో 11 తేదీ రాత్రి బండి పోలమ్మ (28) అనే హరిజన యువతి పొలంలో చచ్చిపడివుండట. అది సహజమైన చావుకాదని; హత్య అయివుండవచ్చునని అనుమానిస్తున్నారు.

పోలమ్మ ముగుడు మొగుళ్ళనుమార్చి. ఐదుగురు పిల్లల్నికని, ఇప్పుడు నాలుగో మొగుడితో వుండట ఆమె విచ్చలవిడి తిరుగుళ్ళకురోసి, ఎవరో ఆమెను హతమార్చి వుంటారని అనుకొంటున్నారు. ఆమె శరీరంమీద దెబ్బలుకూడా వున్నాయట. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మామిడిపూడి మధ్యాహ్న భోజనం

ఇందుకూరుపేట సమితికి చెందిన మామిడిపూడిలో బడిపిల్లల మధ్యాహ్న భోజనానికి బియ్యం వస్తుంది మూడె వరకు చేరటంలేదు. వంటవారికిమాత్రం జూన్‌నుంచి జీతం యివ్వలేదట నెలకు రూ 75 ల-అవలే లారీదాని జీతం. అదీ యివ్వకుండా వంటచేయమంటే, కడుపుమాడ్చుకొంటూ చేయాల్సిందే.

పైగా కూరగాయలకు తలకు 10 పైసలు యిస్తామన్నారు, అదీ ఇవ్వడం లేదని సర్పంచ్ శ్రీ మాడిరెడ్డి కృష్ణారెడ్డి తెలియచేస్తున్నారు ఇప్పటిదాకా సర్పంచే చేతిడబ్బులు పెట్టి జరిపిస్తున్నారట. ఐనా ఎంతకాలంయిట్లా చేతిచమురు దాగవటం సాగుతుంది ఒక్క మామిడిపూడిలోనే కాదు; ఇందుకూరుపేట సమితిలో ఈ బడిభోజనం పెడుతున్న అన్ని గ్రామాలలో ఇదే వరవట. రాముడుపాళెం వంటి గ్రామంలో అసలు భోజనమూలేదు గీజనమూలేదనుకోండి.

నేలపట్టు

(2 వ పేజీ కొరవ)

పరిస్సులో రొయ్యలు చేపలు పెంచి, బోలెడంత విదేశీమారకద్రవ్యాన్ని ఆర్జించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలంటారు. ఆ మధ్య 'హిందూ' పత్రికలో ఈ పులికాట్ ప్రాశస్త్యం. అక్కడ లభ్యమయ్యే ముడిసరుకు, దాన్ని పారిశ్రామికావసరాలకు ఏ విధంగా ఉపయోగించుకోవచ్చు వగైరా విషయాలపై ఇద్దరు భూగర్భశాస్త్రజ్ఞులు రాసిన వ్యాసంను 'జమీన్ రైతు'లో ముద్రించాము కూడా.

అది అటుంచి, పులికాట్ సరస్సును పక్షుల విహారకేంద్రంగా రూపొందించి, ఒక టూరిస్టు కేంద్రంగా అభివృద్ధిచేయడానికి బోలెడన్ని అవకాశాలుండగా, వాట్ని కూడా మన ఏలినవారు పట్టించుకోవడం లేదంటే ఇది ఊహాదారిద్ర్యంకాక మరేమవుతుంది? నేలపట్టుకు మార్చి, నవంబరు నెలలలో ఎక్కడెక్కడి నుంచో రకరకాలజాతుల పక్షులువచ్చి చేరుతుంటాయట. మనదేశంలోని పక్షులే కాదు; రష్యా, జపాన్ వగైరా విదేశాలనుంచికూడా పక్షులు ఎగిరొస్తాయట. మన పంపన్నులు ఎండాకాలంలో చల్లదనానికి సమ్మర్ రిసార్టులంటూ ఏ ఊటీకో, కొడైకో వెళ్తుంటారే, అవిధంగా ఈ విదేశీపక్షులు మార్చి, నవంబరునెలల్లో కొన్నివేలమైళ్ళు ఎగిరొచ్చి, మన నేలపట్టులో గడిపిపోతుంటాయట.

ఐతే యింతకూ ఏమిటీ నేలపట్టులో అంతటి ఆకర్షణ అంటే, అది శాస్త్రజ్ఞులకే అంతుతెలియని ప్రకృతిరహస్యమట. ఒక వివరణేమిటంటే, నేలపట్టులోని బారింగ్‌టోనియా, అక్యూట్ అంలాస్ అనే చెట్ల (ఇవి వృక్షశాస్త్రానికి సంబంధించిన పేర్లు; వాటికి తెలుగుపేర్లేమిటో తెలియదు) మీద అ సీజన్ గడవడానికి అవి వనిగట్టుకొని వస్తాయంటారు. మరి ఎక్కడి రష్యా, ఎక్కడి అమెరికా: మన నేలపట్టు ఎక్కడ? ఈ మారుమూల ప్రాంతంలో ఆ చెట్లున్నాయని వాటికి సమాచారం ఎట్లా అందింది? ఏ గుర్తుతో ఏ దిక్సూచి సారాంగా అవి ఇన్నేసి వేలమైళ్ళు ప్రయాణంచేసి వస్తున్నాయి- అని అడిగితే, అందుకు మనవద్ద సమాధానాలులేవు. అదీప్రకృతి రహస్యమేనని సరిపెట్టుకోవడం తప్ప, మనం చెప్పుకోగల్గేదేమీలేదు.

విదేశాలనుంచి వచ్చే పేకాక. నేలపట్టునే అంటిపెట్టుకునివుండే పక్షులు దాదాపు పదిపన్నెండుజాతులకు చెందినవి వున్నట్లున్నాయి. వాటిలో ప్లెమింగో (Flemingo) అనే అరుణజాతి కొంగలు చూడ్డానికి చాలా అందంగా వుంటాయట. అవి గుంపుగా ఎగుర్తుంటే చూడముచ్చటగావుంటుందట. అవిగాక ఇంకా పెలికాన్, (Pelicon). కింగ్‌ఫిషర్, (Kingfisher). స్నైప్. (Snipe), ఎగ్రెట్ (Egret), స్పూన్-బిల్ ఐబిస్ (Spoon-bill ibis) వగైరా రకాల పక్షులు- జంతుశాస్త్రజ్ఞులకుకూడా తెలియని జాతుంపక్షులు- నేలపట్టులో విహరిస్తుంటాయి.

దాదాపు పదిహేను సంవత్సరాల క్రిందట 'ఇంప్రింటెడ్ పీక్స్ ఆఫ్ ఇండియా' ఆంధ్రప్రదేశ్ అనుంద సందికను ప్రచురిస్తూ అందులో పులికాట్ సరస్సులో పక్షుల విహారంగూర్చి ప్రత్యేకంగా రాసింది. "Pulicat l ke and the Tada backwaters in that part of the Nellore dis- t ict of Andhra Pradesh nearest Madras, is another area which, with more effec- tive protection has enormous potential as a wild life reserve...The Tada (Puli- cat) lake is an area which richly merits development in to a sanctuary, and in which, at present, its many resident and migratory water birds enjoy no pro- tection...".

అనాదేకారు: ఈనాటికీ ఈ పక్షుల విహారకేంద్రానికి చెప్పుకోదగిన రక్షణంటూ లేదు. మన అటవీశాఖవారి నడిగితే తమకు ఏమీసంబంధం లేదంటారు. తిరుపతిలో వన్యమృగసంరక్షణశాఖ-టూ ప్రత్యేకంగా వుందట; అందులో ఒక కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ వుంటాడట. ఆయన అజమాయిషీక్రింద వుండదట ఈ నేలపట్టు వన్యమృగ రక్షణకేంద్రం.

మన సర్కారువారికి కాస్తశ్రద్ధవుంటే నేలపట్టునొక మంచి టూరిస్టుకేంద్రంగా అభివృద్ధిచేయవచ్చు. ముందు అక్కడ వివిధజాతుల పక్షులకు రక్షణ కల్పించాలి. మన నాటురకం వేటగాళ్ళు వెళ్ళి ఆ కొంగల్ని కాల్చిచంపకుండా చూడాలి. తర్వాత వాటికి ఆవరస్సును నివాసయోగ్యంగా రూపొందించాలి. ఏరకం చెట్లమీదైతే అవి విశ్రమిస్తాయో, వాట్ని ఎక్కువగా పెంచడం, పక్షులకు ఆహారం సులువుగా దొరికేట్టుచేయడం; మనుషుల వల్లగానీ, ప్రకృతివల్లగానీ వాటికెటువంటి భయాందోళనలు కల్గకుండా చూడడం జరగాలి.

టూరిస్టు కేంద్రంగా అభివృద్ధి చెందాలంటే, నేలపట్టుకు రాకపోకల సౌకర్యం బాగా ఉండాలి; యాత్రికులను వసతి సౌకర్యాలూ కల్పించాలి. టూరిస్టుకాటేజి అక్కడొక బంగళా కట్టించి అందులో వంటవగైరా వసతులు ఏర్పరిస్తే అదొక విహారకేంద్రమవుతుంది. పైగా నేలపట్టు ప్రాశస్త్యాన్ని బాగా వ్యాప్తిలోకి తీసుకురావడం జరగాలి. విజానికి ప్రచారం లేకనే మన టూరిస్టు కేంద్రాలు ఎందుకూ కొరగాకుండా పోతున్నాయి. తమిళనాడులో వేడంతాంగలైని ఒక పక్షుల విహార స్థలంవుంది. అదీ మన నేలపట్టువంటిదే. దేశదేశాల నుంచి అక్కడికి పక్షులు వచ్చి చేరాయట. ఐతే మన మాదిరికాకుండా, తమిళనాడు ప్రభుత్వం ఆకేంద్రాన్ని బాగా అభివృద్ధి పరచి, మంచి టూరిస్టు కేంద్రంగా రూపొందించి, జనాన్ని ఆకర్షిస్తూంది.

ప్రకృతి ప్రసాదించిన సహజసంపద యిది. దీన్నికూడామనం వినియోగించుకోలేక పోతున్నామంటే, అంతకన్నా చేతకానితనం మరొకటుండదు. నేలపట్టువంటి విహారకేంద్రాన్ని చిన్నచూపు చూడడం మనకే చెల్లింది!

—గోపాలకృష్ణ

ఇదీ సింహపురి

(4 వ పేజీ కొరవ)

లారీను దిగాయించేవాళ్ళం; ఆ కారీను రెక్కలోకి తీసుకోకూడదని హెచ్చరించే వాళ్ళం. ఇప్పుడెవరితో చెప్పుగోవాలి? ఒకవేళ ఎవరికైనా ఫిర్యాదుచేయాలంటే, అందుకోసకాల్ వృథా! ఫిర్యాదు చేసినా జరిగేది జరిగేదీ ఏమీలేదు!

ఎన్. టి. డి. సౌకర్యంకల్పించారు: రాంరావంతోషమైంది. కాని ఈ ఎన్. టి. డి. లో యారికారు. పెనుభూతమే చేరిపట్టింది. బిల్లులు ఆకాశానికి చిల్లులు వేస్తున్నాయి. ఉత్తప్పుడ్యానికి వందలు కాదు వేలను రాస్తున్నాయి. 'ఇదే మన్యాయమయ్యా' అని టెలిఫోను పోరమలం వదిగితే, అది ఎస్ టి. డి. మహిమ అని ఒక్కమాటలో వరిపెట్టేస్తున్నారు. ఎస్. టి. డి. చేశామే అపకారమేది; దినా అందుకేంత శిక్షవిధించడం ఏమిన్యాయం స్వామీ అంటే. అందుకు మేమేంచేయ మంటీ! ఆ. ఎస్. టి. డి. రికార్డింగ్ లోనే ఏదోలోపం ఉన్నట్టుంది అంటున్నారు.

లోపంకాదు. భూతం వుంది. అది కార్చును హరించేస్తుంది; లెక్క జరదా పెంచిపారేస్తుంది. ఎస్. టి. డి. సౌకర్యంవున్న ప్రతి టెలిఫోను వాడకం దారూ ఇదేగోడు, కొందరైతే టెలిఫోను మీకనే అరిగి. ఒక్కరద్దు పెట్టి, ఈ తెల్ల ఏనుగునుతొలగించండి మహాప్రభో అని మొర పెట్టుకుంటున్నారు.

వ్యాపారాలు పాపాలైతే. ఒకవేళ వేలల్లో బిల్లువచ్చినాసరే; ప్రయివేటుగా ఇళ్ళలోవున్న ఫోన్లకుకూడా వేలలో బిల్లులేమిటండీ? బిల్లంటే బిత్తరపోయేట్టు తయారవుతున్నాయంటే. ఇక ఈ టెలిఫోను ఎందుకు చెప్పండి?

టెలిఫోను శాఖమంత్రి ఎన్నిసార్లు చెప్పుకున్నా. వారేమీ చేయగల్గే స్థితిలో వున్నట్టులేదు. అసలు ఈ బిల్లులు యింతింత ఎందుకవుతున్నాయోకూడా తెలియదంటున్నవారు మనకేమి సాయం చెయ్యగలరు? టెలిఫోను వాడకందార్ల సంఘమంటూ ఒకటుంటే, ఈ బాధలు చెప్పుకోడానికి, ఒక్కటిగా వినిపించ చేసుకోడానికి. అధికారులతో మాట్లాడి పరిష్కరించుకోడానికి అవకాశం వుంటుంది, మన నెల్లూరులో అటువంటి సంఘమేదీ లేకపోయె! మరి ఎస్.టి.డి. దురాగతాలు బిల్లుల భరాటాలు పెచ్చు పెరిపోతున్నాయంటే ఆశ్చర్యమేముంది?

ం ం ం

గాంధీబొమ్మ ట్రాఫిక్ జంక్షన్ ను గూర్చి గతవారం రాశాము. దానా యింకా ఎంక్రెన్ ను తొలగించడం జరగలేదు. అది ఎంత ప్రమాదకారిగా తయారవుతుందో చూస్తున్నా. అధికారులకు దాన్ని తొలగించాలని ఎందుకు అనిపించడంలేదో ఆశ్చర్యంగా ఉంది. ఒకటిరెండు రోజుల్లోనే వర్లురు చనిపోయారు, అపర్కు ఒక యువకుడు కొత్త స్కూటర్‌లో సాయిబాబా మందిరానికి వెళ్తుంటే ఆ టర్నింగ్‌లో లారీ గుద్దింది; అక్కడికక్కడే చనిపోయారు. అంతకుముందు ఒక పెద్దాయన ఉదయాన్నే పాలుకాబోయి తీసుకొని యింటికి పోతుంటే, ఆ టర్నింగే మృత్యుగహ్వరమైంది. మళ్ళీ మొన్న 10 తేది మధ్యమధ్య చీకట్లో రిక్షాలో వెళ్తున్నా యిద్దరు యువకులు గాంధీ కెదురుల రక్తపు మడుగులో ప్రాణాలు వదిలారు.

కపీనం ఆ అహింసామూర్తి ఆత్మ శాంతికైనా ఈ నరబలిసింహటికో ముగించమని పునకవహించిన సర్కారు వారిని మొక్కాలిపేదుకుంటున్నారు సింహపురి వా లు. తనకు పార్కు లేదని; అలంకారాలు తక్కువయ్యాయని గాంధీగారు అలిగికూచోలేదు. ఆ బొమ్మచుట్టూ అనవసరంగాపెంచిన పిచ్చిచెట్లపార్కును వెంటనే తొలగించకపోతే, ఇంకెంత మంది తన ప్రామాణ ప్రాణాలువిడవడం ఆ మహాత్ముడు చూడాల్సివుంటుందో! గా ధీకిచ్చిన ఏమాత్రం గౌరవంవున్నా. ఆయనయెదుట ఈ మారణకాండ జరగనివ్వకుండా చూడాలి. అవలేగాంధీకిని ట్రాఫిక్ సిగ్నల్‌మధ్య బంధీచేసేరాదు. అదీ రాలదన్నట్టు కళ్ళెదుట ఈ పరిమాదపు దాష్టీకమెందుకు?

అసలు లారీలను టౌన్లోకి ఎందుకు రానిస్తున్నారు? తెల్లవారుజామున. రాత్రి బాగా పొద్దుపోయినతర్వాత అవి టౌన్లో స్వైరవిహారం చేస్తున్నట్టు పాగిపోతుంటే గుండెలదిరిపోతాయంటేనమ్మండి! కనీసం నేతాజీబొమ్మ, గాంధీబొమ్మ, వి. ఆర్. కాలేజీ, వర్తకాపేట టర్నింగ్, దర్గామిట్ట పోస్టాఫీసు వగైరా ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్లయినా పెట్టించకపోతే, లారీలవేగానికి అడ్డూ అపూ లేకుండా వుంది.

ఒక కేంద్రంలో పదిమార్లు ప్రమాదాలు జరిగి. నలుగైదుగురు ప్రాణాలు కోల్పోతే. దాన్ని 'ప్రమాదప్రాంతం'గా గుర్తించడం, అక్కడ ప్రమాదాలు నివారించడానికి తగుచర్యలు తీసుకోవడం జరిగితే పౌరులకు భద్రత. కాని ఈ నెల్లూరులో అమాటఅనుకునే దిక్కేలేకపోతే! ఎంతైనా పత్రికలు మొత్తుకో వల్సిందేతప్ప కొన్నిపర్లు గాని. పురప్రముఖులు పార్టీలు. సేవాసంస్థలు వగైరాలు కాని ఆ మాటే పట్టించుకున్నట్టుండరే! టౌన్‌లో ప్రమాదాల నివారణోపాయాలు అనే అంశంమీద ఏ సంస్థయినా ఒక సదస్సు యేర్పాటుచేసి, అధికారుల నాహ్వానించి, పౌరులసలహాలు సూచనలు వారికి అందచేసి; అవి అమలు జరిగేట్లు చూడవచ్చుగదా! ప్రజాభిప్రాయం యింత పట్టు. 'మనకెందుకొచ్చింది రొష్టు' అన్న ధోరణిలో వుండటమే ఈ అనర్థాలన్నిటికీ మూలకారణం!

చిత్రసమీక్ష

(7 వ పేజీ కొరవ)

గం శ్రీదేవి బీమాను దెబ్బతీసింది.

చివరన దేవి. హరిశ్చంద్రప్రసాద్ వారి పిల్లలు ప్రోద్బలంతో తిరిగి ఒకటి కావటం పాత తెలుగుసినిమా ఫార్ములాకు ముగింపే అయింది.

ఒక లక్ష్యంతో, ఒక ప్రయోజనం కోరకు తీర్చిన దేవి పాత్రను జయసుధ అద్భుతంగా పాడిగా. పేదిగా పోషించింది. ఈనాటి సినిమా రంగంలో నటనలో జయసుధ విజయపతాక ఎగరేస్తూ వుంది.

శ్రీదేవి పాత్రలో రాధిక కొన్నిచోట్ల మొరటుగా కనిపిస్తూ వుంది. ఇది ఆకారం వల్ల వచ్చిందో ఆహార్యం తెచ్చిపెట్టిందో! ప్రభ చిన్న పాత్రలో పెద్దగా కనిపించింది.

హరిశ్చంద్రప్రసాద్‌గా మురళీ మోహన్ తన మంచి నటనతో ఆ పాత్రను చక్కగా మలిచాడు. గుమ్మడి, ప్రభాకరరెడ్డి, గిరిబాబు వారి చిన్న వేషాలను బాగా పోషించారు. ఆఫీసు మేనేజరుగా చక్రవర్తి కొంత హాస్యం అందించాడు.

పూనం మాటకచేరి మంచి పేరు తెచ్చుకుంది, చక్రవర్తి పాట కచేరిలో అంత పస కనుపించలేదు. శ్రావణ శుక్రవారం పండుగన పాడిన పాట కొంత వినసొంపుగా వుంది, కె. యస్. హరి ఛాయాగ్రహణం బాగుంది.

సుమన్

(7వ పేజీ కొరవ)

ఈ గోష్టిలో వాణీ కంబైన్స్ నిర్మాత సుబ్బరాజు, దగ్గుబాటి భాస్కరరావుకూడా పాల్గొన్నారు. సుబ్బరాజు, సుమన్‌ను గురించి చెప్తూ 'మనకున్న కొద్దిమంది కోపరేటివ్ ఆర్టిస్టుల్లో సుమన్ ఒకరు. ఆయన ఫార్మాలిటీస్ పాటించడు. ఔట్ డోర్ షూటింగ్ వెళ్తే. ఎక్కడపడితే అక్కడ పడుకుంటారు. మనం పెట్టిందేదో తింటారు. రాత్రింబగళ్ళు షూటింగ్ జరిపినా విసుక్కోడు'' అన్నారు

సుమన్ తెలుగువాడు కాకపోయినా. ఇప్పుడు తెలుగుబాగామాట్లాడుతున్నాడు. 'వచ్చేసంవత్సరం నుంచి ప్రతిచిత్రంలో నా డైలాగ్స్ నేనేచెప్పగలను' అన్నాడు సుమన్.

"మీరు తెలుగుచిత్రాలకే అంకితమైనారు. ఇతర భాషాచిత్రాల్లో నటించరా?" అని అడగ్గా "ప్రస్తుతం నటించను. తమిళంలో చాలామంది అడుగుతున్నారుగాని. తెలుగుచిత్రాల్లోనే నాకు బాగుంది. అనుకున్న ప్రైప్రకారం పనిజరుగుతుంది, చిత్రం విడుదలవుతుంది, నిర్మాతలంతా చాలామంచివారు. అంతమాత్రాన ఇతర భాషాచిత్రాల్లో నటించకూడదని కాదు. కాని మంచి బేనర్‌కల నిర్మాతలైతే ఆలోచిస్తాను" అంటూ "ఇంతవరకూ తెలుగు ప్రేక్షకుల దృష్టిలో నేను ఏక్షన్ పిక్చర్స్‌లో మాత్రమే నటించగలనని ముద్రపడింది.దాన్ని కాదనలేం. "కళ్యాణ వీణ'' చిత్రంలో నేను ధరించింది చాలా బరువైనపాత్ర అలాంటిదాన్ని నేను వేయకూడదు. ప్రేక్షకుల్లో నాపై వున్న ఇమేజ్ వేరు. అందుకే ఆచిత్రంబాగున్నా కూడా నన్ను రిసీవ్ చేసుకోలేకపోయారు. ఇకమీదట నాపాత్ర కాంటివో తెలుసుకునే చిత్రాన్ని అంగీకరిస్తాను''అన్నారు

ప్రస్తుతం ఆంధ్రదేశంలోని తుఫాను వరదబాధితుల సహాయార్థం సుమన్ పది వేలరూపాయల విరాళాన్ని ప్రకటించారు. ప్రస్తుతం నేను నటించిన చిత్రాలను'' బట్టి, నా రాబడినిబట్టి యిది పెద్ద మొత్తమనే అనుకుంటాను. ప్రస్తుతానికి ఈ అవకాశం మాత్రమే ఉంది' అన్నారు సుమన్.

కృష్ణ లక్ష విరాళం

హీరో కృష్ణ ఒక్కడే వరద బాధితుల సహాయార్థం లక్షరూపాయల విరాళాన్ని ప్రకటించి సంచలనం కలిగించాడు.

ముఖ్యమంత్రి ఎన్. టి. ఆర్. నెం పేకనం ఒక్కరూపాయి వరదబాధితుల నిధికి వెళ్తుంది.

భానుచందర్

(7 వ పేజీ కొరవ)

మంచిదికాదు. అందుకే మద్రాసులో వుండిపోయి సినిమాల్లో నటించాల్సి వచ్చింది. మా నాన్నగారు పోయిన తర్వాత దృష్టిని సినిమారంగంపై కేంద్రీకరించాను. అవకాశాలు బాగానే వస్తున్నాయి. నటనకన్నా నాకు సంగీతం మీద ఎక్కువ అభిలాష. సంగీతం అంటే మన శాస్త్రీయ సంగీతంకాదు. వెస్టర్న్ మ్యూజిక్ అంటే నాకుయిష్టం. మా నాన్నగారిలా నేనూ మ్యూజిక్ డైరెక్టర్ని కావాలనివుంది. అయితే ఫామిలీ సెంటిమెంటల్ చిత్రాలకుమాత్రం కాదు, ఒక థ్రిల్లర్‌కు మ్యూజిక్ యివ్వాలనుంది. ఇవ్వాళ రేపు కాకపోయినా. ఎప్పుడోఒకసారి అవని చేస్తాను'' అన్నాడు భానుచందర్.

భానుచందర్ ఏమంత అందమైన వాడుకాడుగాని ముఖంలో వర్చసు ఉంది. మనిషిలోస్పీడ్ ఉంది, కరాటే తెలుసు.

పార్టీ ఉత్సాహంగా గడిచింది.

ప్రశ్నలు

(7వ పేజీ కొరవ)

కొందరు ఎగబడడం ఆశ్చర్యంగాలేదూ?

—అదే సినిమారంగంపై ఉండేగ్లామర్!

అనూరాధ నెల్లూరు

'సాగరసంగమం'లో మౌనమేలనోయి పాటలో జయప్రద స్నానపట్టం లేకుండావుంటే బాగుండేది; పకుటుంబంగా చూడగల్గివుండవచ్చు. ఇప్పుడు పరిక్కన నాన్న. అన్న వుంటే సిగ్గుతో తలవంచుకోవల్సి వస్తుంది. మీరేమంటారు?

—నిజమేనమ్మా అనూరాధా!

కె. రామప్రసాద్‌రెడ్డి అల్లగానిపాడు

నటీనటులు కావలెను అనే చేసే ప్రకటనలుచూచి దరఖాస్తుపంపితే ప్రయోజనం వుంటుందా?

—మంచి కంపెనీలయితే ప్రయోజనం ఉంటుంది. కొన్ని దగాకోరు కంపెనీలు కూడా ఉన్నాయి. సినిమా నటులకు పునాది రంగస్థలం.

పకీ సా కలిగిరి

ఎన్నో దానధర్మాలు చేసిన హాస్య నటుడు స్వర్గీయ రాజబాబు కుటుంబం ప్రస్తుతం ఏ స్థితిలో ఉంది?

—రాజబాబు కుటుంబం రాజాలాగా ఉంది నష్టపోయిన ఆస్తి ఏమీలేదు

సి. జగన్మోహన్ నెల్లూరు

i) వీడియోలపై మీ వ్యాఖ్య.

—ధనవంతులకు వినోదం. సినిమాలకు విరోధం!

ii) ఒకే చిత్రాన్ని ఇద్దరు డైరెక్టు చేస్తే?

—ఆ యిద్దరిపైనా మూలోవారంటారు.

ఎ రవికుమార్ పోలిరెడ్డిపాళెం

దాసరి వయస్సెంత? ఆయన నాగేశ్వరరావుతో నటసామ్రాట్ తీస్తారా?

—37 సంవత్సరాలు. తీస్తారు.

ఎం సుబ్బరామమ్మ పెళ్ళూరు

పూర్ణిమ ఎన్నిచిత్రాల్లో నటించింది?

—పూర్ణిమ, నాలుగవ వీధి, అభిరామపురం మద్రాసు-18కు రాసి వివరాలు కనుక్కోండి.


అయస్కాంత చికిత్స.

రక్తపుపోటు (High & Low) ఉబ్బసము (Asthma) మరియు దీర్ఘకాలపు నడుమునొప్పులు, మోకాళ్ళనొప్పులకు, అయస్కాంత చికిత్సచేయబడును.

డా॥ నాగేశ్వరరావు, M.B.B.S.

వెంకటసుబ్బయ్య కంటి వైద్యశాల,

మసీదురుపేటరోడ్డు-నెల్లూరు-1



దళాగా గృహ అలంకరణకు
నేలపై పరిచే "లినోలియం"

గుప్తా ఏజన్సీస్
ట్రంకురోడ్డు-నెల్లూరు
ఫోన్స్ : 3421 4553

EXIDE
బ్యాటరీలు
ఫన్నిషింగ్స్. రైస్‌మిక్ రోల్స్
రేమాండ్స్‌వారి "లెగ్‌వేర్"
జీన్సు & ప్యాంట్సు
జరాక్సు కాపీలకు

హెచ్చరిక

ఇందుమూలముగా యావన్మందికి తెలియజెయుడమేమనగా— మా కుటుంబ ఆస్తి పంపకం విషయముగా నెల్లూరు సబార్డినేటు జడ్జి కోర్టులో రాళ్ళపల్లి వెంకటసుబ్రమణ్యం అను నేను వాదిగాను- నా తల్లి రాళ్ళపల్లి కౌసల్యమ్మ వగైరాలు ప్రతివాదులుగాను దాఖలుచేయబడిన దావా నెం. O S. No 21 of 1974 ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో అప్పీలుచేయబడి నెం. A. S. 124 of 1978 అప్పీలుదావాగా వ్యవహారంజరుగుచున్నది. కాగా ప్రతివాది కౌసల్యమ్మ సదరు దావా పరిష్కారమై పోని సదరి ప్రచారముసాగిస్తూ వదరు దావా కాలూరు A షెడ్యూలు దాఖలా నెల్లూరు టవును ముంగమూరువారి వీధిలోని రెండు ఇండ్లను (1) నెల్లూరు టవును ముంగమూరువారి వీధి. వార్డు నెం. 18 డోరునెం. 180 మిద్దె—పైమిద్దెగల ఇల్లు. (2)సదరు వీధిలోని వార్డు నెం 18 డోరు నెం. 180 మిద్దె ఇల్లు.

పై రెండు ఇండ్లను విక్రయించుటకు తీవ్రప్రయత్నములు జరుపుతున్నది. హైకోర్టులో జరుగుతున్న అప్పీలు దావా పరిష్కారము కాలేదు. కావున సదరు ఇండ్లను విక్రయించుటకు ఆమెకు ఏలాటి హక్కులేదు. ఆమెవల్ల సదరు ఇండ్లను విక్రయం చేయించుకొన్నను ఆదుమానం వగైరా లావాదేవీలు జరిపినను వారు పూర్తి కష్టనష్టములకు గురికాగలరని ఇందుమూలముగా తెలుపడమైనది.

ఇట్లు, పై అప్పీలుదావాలో అప్పెలెంటు
రాళ్లపల్లి వెంకటసుబ్రమణ్యం

మాటకచేరి

(2 పేజీ కొరవ)

రామయ్య ఈ కళలో ఆరితేరినవారని ప్రతీతి. ఆ రోజుల్లో వెంకటగిరిలో వీధి వీధికీ తాలింఖానాలుండేవట; లంగోటా కట్టి సాము నేర్చని వీరుడు వుండేవాడు కాదట. కత్తి, కర్ర, కటారి, ఈటె, బిచువా వగైరా పన్నెండురకాలసాముల్లో ఈ కవిశెట్టి కుటుంబం ప్రసిద్ధంగా వుండేదట.

వెంకట్రామయ్య వయస్సులో ఎట్లా వుండేవారోగానీ, ఇప్పటికీ లంగోటా బిగించి సాముకుదిగడంచూస్తే పాతికేళ్ళ యువకుడుమాదిరి చెంగుచెంగున ఎగురుతాడు; శ్రమంతప్పకుండా పట్టువస్తాడు. చాలానేర్పుగా, హుషారుగా మెళకువగా చేయాలిసాము. ఒక్కక్షణం- అరక్షణం ఏమరపాటుగా ఉన్నా కత్తిదెబ్బో కర్ర దెబ్బో తప్పదు. సాము చేస్తుంటే ఏదో మొరటుగా కొట్టుకుంటున్నట్టు గానీ, కుమ్ములాడుకుంటున్నట్టుగానీ ఉండదు. పకడ్బందీగా కళ్ళైన. పద్ధతిప్రకారం సాగుతున్న మంచి ఆటగా ఉంటుంది.

వెంకట్రామయ్య దాదాపు పన్నెండు ఆయుధాలలో ప్రవీణుడట. ఆయన్ను వెంకటగిరిలో వస్తాదు వెంకట్రామయ్య అంటారట. 1948లో యుద్ధకాలంలో వస్తాదుగా వుంటూ, ఊరూరా తిరిగి యువకులకు సాము గరిడీలు నేర్పించేవారట. నెంబరు 40ం జీతంలో ఉక్కు పాలెం, పాకల, బోమ్మరాజుపల్లె, కలికివాయి, బిట్రగుంట వగైరా గ్రామాల్లో తిరుగుతూ యువకులకు కత్తిసాముల్లో తర్ఫీదునిచ్చేవారట. చిన్నతనంలో తనకువచ్చిన పతకాలను వెంకట్రామయ్య యిప్పటికీ ఒక నిధి మాదిరి భద్రపరచుకొని, సగర్వంగా చూపెడ్తుంటాడు.

అప్పుడిక దాన్ని ఆదరించేవారు లేరు. ఎవరో కొద్దిమంది శిష్యులున్నారు. బంగారుపేటకు చెందిన దేవర్తి చిన మల్లయ్య అనే యువకుడొక శిష్యుడు. అప్పుడప్పుడే వెంకట్రామయ్యతో కలిసి కత్తిసాము ప్రదర్శనలిస్తాడు. అంతకు మించి ప్రోత్సాహమేమీ లేకపోవడంవల్ల ఈ కళ క్రమంగా అంతరించిపోతూంది. వెంకటగిరి వంటిచోట ఒక తాలింఖానా పెట్టించి యువకులను తర్ఫీదు చేయిస్తే ఈ కళ యింకా నాలుగు కాలాలపాటు నిల్చివుంటుంది. కానీ అంత శ్రద్ధ ఎవరికీ?

ం ం ం

నాలుగైదు వారాలుగా 'టైమ్' వారపత్రికలో చిత్రమైన ప్రకటనొకటి ప్రముఖంగా వెలువడుతూంది. అడ్వెంట్ మహర్షిగానో, జెట్‌మహర్షిగానో ప్రసిద్ధుడై దేశదేశాలలో శిష్యప్రశిష్యకోటిని ఏర్పరచుకొని, పడవవిమానాలలో విహరిస్తూ, ఏ ఫైవ్‌స్టార్ హోటళ్ళలోనో, ఎయిర్‌కండిషన్ భవంతుల్లోనో విడిదిచేస్తూ, భక్తులకు 'భావాతీతధ్యానాన్ని' బోధించే మహేష్ యోగిగారు చేసిన ప్రకటన అది Governments invited to solve their problems అంటూ, ప్రపంచంలోని ఏదేశాధినేతైనాసరే. ఎంతటి జటిల సమస్యలెదురైనాసరే....భయంనాస్తి, మా వద్దకువస్తే చిటికెలో పరిష్కరించేపూచీ మాది-అని సదరు అడ్వర్టయిజ్‌మెంట్ సారాంశం. మహేష్‌యోగిగారు 1978లో World Government of the Age of Enlightenment అనే అంతర్జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి వున్నారట. అది రాజకీయాలకు, మతానికి అతీతమైన విశ్వమానవసంస్థఅట.

మహేష్‌యోగిగారి ఈ 'ప్రపంచ ప్రభుత్వ' కేంద్రకార్యాలయం స్విట్జర్లాండ్ లోని సీలిస్‌బెర్గ్‌లో వుందట. అందులో సవ దేశాల ప్రభుత్వాలలో మాదిరే విద్య వైద్యం వగైరా అన్ని పోర్టుఫోలియోలున్నాయట. మంత్రులు గింత్రులు వున్నారోలేదో తెలియదు; మంత్రివర్గ విస్తరణ, కాబినెట్ పునర్వ్యవస్థీకరణ వగైరాలు జరుగుతుంటాయోలేదో తెలియదు. ఈ ప్రపంచ ప్రభుత్వానికిచెందిన విద్యాశాఖ జారీచేసిన ప్రకటన యిది. ప్రపంచంలోని ఏదేశమైనా- అది సోషలిస్టు దేశమే కానీయండి, పెట్టుబడిదారీ ప్రభుత్వమైనాసరే కదలి వచ్చి నియంతృత్వ దేశమైనా ఇబ్బందిలేదు- దాని సామాజిక రాజకీయ ఆర్థికాది సమస్యలన్నిటినీ ఈ ప్రపంచప్రభుత్వం పరిష్కరిస్తుందట.

అందుకు ఫీజు చెల్లించుకోవల్సి వుంటుందనుకోండి. ఐతే దానికి మహేష్ యోగిగారు ఫీజు అనే మామూలుమాట వాడరు. సమస్యలను పరిష్కరించడానికయ్యే ఖర్చులను మొదట ఈ ప్రపంచ ప్రభుత్వమే భరించుకొని, పనిపూర్తయిన తర్వాత సదరు ఖర్చు రాబట్టుకొంటుందట. పైగా లావాదేవీలన్నీ పరమ రహస్యంగా జరుగుతాయని; మూడోకంటికి తెలియనివ్వమనిహామీకూడాయిస్తున్నారు.

స్వామిగారు అంతటి అద్భుత చిట్కా కనిపెట్టివుండగా, మనంయింకాయిక్కడ ప్రాజెక్టుల్లేవని, అభివృద్ధి జరగడంలేదని, వెనకబడినతనం రూపుమాపి పోలేదని, దరిద్రరేఖ దాటలేకున్నామని, మధ్యాహ్నభోజనం అమలుచేయలేకున్నామని, కిలో రెండు రూపాయల బియ్యం అందచేయలేకున్నామని, తెలుగుగంగకు నిధులు లేవని బాధపడటమెందుకు? మన రాజయోగిగారు మహేష్ యోగిగారితో భేటీ అయితే, చిక్కులన్నీ చిటికెలో తీరిపోవా?

—గోపి

ఉత్తరక్రియలు



మా తండ్రి

దూది సుబ్బరాయులు శెట్టిగారు

11-10-83 తేదీన మమ్ము దుఃఖసాగరమున ముంచి స్వర్గస్తులైరి.

ఉత్తరక్రియలు

27-10-1983 తేది గురువారం గూడూరు తాలూకా చెన్నూరు గ్రామంలో మా స్వగృహమున జరుగును.

దూది వెంకటరమణయ్య, దూది వెంకటసుబ్బారావు,

కుమారలు.

రాపంశెట్టి ఆదిశేషయ్య, కోలపల్లి సుందరరాజ, జొన్న సుబ్రహ్మణ్యం అల్లుళ్ళు.

●● శ్రద్ధాంజలి

1982వ సంవత్సరం అక్టోబరు 8వ తేది

మమ్ములనందరినీ దుఃఖసాగరమున ముంచి

దివంగతురాలైన

శ్రీమతి గాలి ధనలక్ష్మి

గారి ప్రథమ వర్ధంతి 27-10-83 తేది సందర్భంలో

శ్రద్ధాంజలి ఘటిస్తూ-



గాలి వెంకటప్పనాయుడు (భర్త)
వేలమూరు రామకృష్ణప్రసాద్ (తమ్ముడు)
(Lecturer, NBKR-IST)
వేలమూరు జ్ఞానప్రసూనాంబ (కుమార్తె)
గాలి వెంగమాంబ (కుమార్తె)

గాలి రవిశంకర్ (కుమారుడు)
గాలి రవీంద్ర (కుమారుడు)
గాలి నారాయణస్వామినాయుడు (మరిది)
గాలి మాధవయ్యనాయుడు (మరిది)

మరియు

HOTEL R·R·R. GANDHI SQUARE, MYSORE యాజమాన్యం మరియు సిబ్బంది.

Edited, Printed & Published by N. Sreekanamurthy at the Zamin Ryot Press, Thippirajuvari Street, Nellore. (A. P.)